REGD. No HNL 18 ESTD: 1930 29-3-1991 శుక్రవారం రూ. 1.00 లు

జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక: 18 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు శోలేంద్రప్రసాద్

మంత్రిత్వాలివ్వకుంటే ముఖ్యమంత్రికి చీకాకే!

ఎమ్మెల్యేలందరు సంతృప్తిపరచడానికి కార్పొరేషన్ ఛేర్మన్ పదవులు పంచిపెట్టినా తప్పేట్లులేదు ముఖ్యమంత్రికి. అసెంబ్లీలో ప్రతిపక్షాలనుంచి ప్రత్యర్థులకి ఎదురౌతున్న పరిస్థితులను నివారించేందుకు తనపార్టీ ఎమ్మెల్యేలనుంచి తగిన మద్దతు లభించక పోవడంతో శ్రీ జనార్దనరెడ్డి చురుకైన కొందరు ఎమ్మెల్యేలను పిలిపించి ఛేర్మన్ పదవులు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

రాజధాని లేఖ

అయితే చెన్నారెడ్డిహయాంలో ఛేర్మన్‌గిరి పొందిన కాపస సభ్యులను పదభ్రష్టులను చేసేందుకు మాత్రం జనార్దనరెడ్డి అంగీకరించలేదు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే కాబట్టి, దానిని కదిలించడం లేని పోని సమస్యలను తలకెత్తుకోవడమే అవుతుందని ఆయనభావిస్తున్నారు. ఈకారణం, చెన్నారెడ్డి అసమ్మతివర్గంగా వుండిన ఎమ్మెల్యేలకు రుచించడంలేదు. ప్రత్యక్షంగా మాత్ర్యలో ప్రశాస పాత్ర వహించిన తాము ఆశోలంలో తిరుగుతుంటే, తమను అవారు వేధించుకతిన్నవారు పరిస్థితుల కార్లలో జల్సాగా తిరుగుతున్నారని వీరి ఆవేదన మంత్రివర్గ విస్తరణ, ఛేర్మన్ పదవుల నియామకాలలో తమకుమాత్రమే అవకాశం ఇవ్వాలని; అవారు చెన్నారెడ్డి తనకు అనుకూలురైనవారితో వ్యవహరించినట్లే, ఈనాటి ముఖ్యమంత్రి కూడా ప్రవర్తించాలని వీరి వాదన.

జనార్దనరెడ్డి ఈ ఒత్తిడికి లొట్టుకోలేకపోతున్నారు. ఆయనకు అధికారులనుంచి పూర్తిసహకారం అందుతున్నదికాని, రాజకీయపరంగా విశ్వాసపాత్రులైనవారంటూ ఎవరూ కన్పించడంలేదు. విద్యుత్‌మంత్రి శ్రీ రవీంద్రారెడ్డి వంటివారు ఒకరిద్దరు సన్నిహితంగా మెలుగుతున్నప్పటికీ, వారి సలహాలనుసైతం ఆయన పరిగణనలోకి తీసుకొంటున్నట్లు కన్పడడంలేదు. పూర్తి పెత్తనం అధికారులదిగానేవుంది, వారి మాటలకే చలామణి అధికంగావుంది. దీనితో ఎమ్మెల్యేలను ఆగ్రహోదగ్రులైనవారు, వారిని సంతృప్తిపరచలేవారు లేకుండా పోయారు. శాసనసభా సమావేశాలలో ఈ లోపం స్పష్టంగా కన్పించింది.

ఒకవైపు ప్రతిపక్షం నుంచి, మరొకవైపు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సమరసింహారెడ్డి వంటి స్వపక్షీయుల నుంచి ముఖ్యమంత్రికి ఎదురైన దాడులను ప్రతిఘటించేందుకు ఏ కాంగ్రెస్ ఎమ్మెల్యేకూడా ముందుకురాలేదు. ముఖ్యమంత్రిపై వచ్చిన వ్యక్తిగత ఆరోపణలను ఖండించేందుకు సైతం ఏ ఎమ్మెల్యే సిద్ధపడలేదు ఎవరికి వారు తమకెందుకు వచ్చిన శ్రమ అనే ధోరణితో సైలెంట్‌గా వుండిపోయారు. జనార్దనరెడ్డి రాజకీయవాదులనెవరినీ విశ్వాసంలోకి తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రతిష్ఠాకరమైన పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఒకవిధమైన రాజకీయ ఒంటరితనానికి గురౌతున్నారు

—తరువాయి 7 వ పేజీలో

శ్రీనివాసులురెడ్డికి కాంగ్రెస వాదులనుంచే ప్రోత్సాహం?

శ్రీ సమరసింహారెడ్డి నాటిన అసమ్మతి బీజాన్ని మొక్కగా పెంచి పోషిస్తున్నారు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నంతకాలం తనకు పదవీయోగం వుండదని స్పష్టంగా తేలిపోవడంతో, ఇంతకాలం స్నేహితులు, స్వంత ఇంట్లోవారు తన నోటికి వేసివుంచిన తాళాన్ని పగులగొట్టిగారు శ్రీనివాసులురెడ్డి అసెంబ్లీ సమావేశాల సమయం ఆయనకు బాగా వుపకరించింది. సిక్తీరు పాలిశలీకరణ కేంద్రం వంటి ప్రజాసమస్యలు పెద్దగా ఆయుడి రేపక పోవడంతో, వ్యక్తిగతవిమర్శలకు దిగారు. ముఖ్యమంత్రి కుమారుడు రామ్‌కుమార్ లంపెట్టిన గ్రానైట్ పరిశ్రమను దీనికి అస్త్రంగా ఎంచుకున్నారు

నిజానికి ఈ గ్రానైట్ పరిశ్రమ లైసెన్స్‌లో విమర్శకు పనికివచ్చే అంశమేదీలేదు. అసెంబ్లీలో, పరిశ్రమలమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి దీనిపై ఇచ్చిన సుదీర్ఘ వివరణ, ప్రతిపక్షాలనుకూడా సంతృప్తిపరచింది బిజెపి, సిపిఎం సభ్యులు ఈ వివరణ తమకు చాలునని చెప్పడంతోటు, శ్రీనివాసులురెడ్డి వంటి వారి వర్గం పెట్టుకొని రాజకీయం చేయవలె

—తరువాయి 7 వ పేజీలో



పినాకిశరం

కాంగ్రెస్‌కే ఈ దుర్గతి!

ఎన్నికల ప్రకటన వచ్చాక కూడా కాంగ్రెస్‌కు కలవరం? మూన్నాళ్ళ ముచ్చట అని పేర్కొంటూ ప్రయత్నిస్తున్న తెలుగు దేశం వంటి పార్టీలకు ఇంకా దేహశుద్ధి కాలేదు. కాంగ్రెస్ ప్రతిష్ఠ గంగలో కలిసేటట్లు దానికి తీరని నష్టం వాటిల్లేటట్లు, పోటీచేసే పేర్లు, పేరవల్లె సంపాయించుకున్న, పెంచుకున్న నాయకులు కొందరు ప్రవర్తిస్తున్నారంటే ఇటువంటివారిని పార్టీలో పెట్టుకోవడం ఏనాటికైనా క్షేమమా?

కాంగ్రెస్‌లో ఎవ్వరూ క్రమశిక్షణ లేరు. మరి కాంగ్రెస్ చీలిక తర్వాత అసలే లేరు. ఇప్పుడు ఇంకా పూర్ణమైపో యింది. మా కేవు పదవుగా గ్రాంటిన ఈపార్టీ అందుకు "ఆయారాం గయారాం" పార్టీ అయిపోయింది; క్రమశిక్షణ లేదు. ఇష్టం వచ్చినపుడు చేరవచ్చు కష్టం కలిగి నప్పుడు బయటకు పోవచ్చునని దీమా ఏర్పడిపోయింది ఆయారాంలకు అవకాశ మివ్వడంవల్ల పార్టీకి బలం పెరుగుతుం దని అభిప్రాయపడుతున్నారు గాని, అది పొరపాటు. దేశంలో అన్ని పార్టీలు వున్నాయి. కాంగ్రెస్ సంస్కృతి వంట బట్టిన వ్యక్తులు, వారున్న పార్టీలు తప్ప ఒక్కొక్కటి ఏవున్నవైనా వ్యర్థంగా వున్నాయి. రెండు రాష్ట్రాలలో సి పి ఎం. అధికారంలో వుంది; అయితే గాని శాసనసభలలోగాని నాయకత్వానికి దీటుగా ప్రవర్తించే వ్యక్తి ఒక్కరు కనపడు తున్నారా? బి. జె. పి. రెండు రాష్ట్రా లను పరిపాలిస్తున్నది. అంతరంగిక విభేదాలుంటే వుండవచ్చు; పార్టీ సభ్యు లెవరైనా బజారున పడుతున్నారా? అవ కాశవాదంగా, పదవివ్యామోహంతో పోయి చేరినవారిని మినహాయిస్తే, బహిరంగంగా తెలుగుదేశం ఐక్యంగా కనపడడంలేదా?

—కారవ 8 పేజీలో

ప్రతిపక్షాల ఓట్లు చీలితే కాంగ్రెస్ గెలవడం ఖాయమే!

వచ్చే మేనెంలో జరుగనున్న లోక సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బహుముఖ పోటీ తప్పేటట్లులేదు. జాతీయ స్థాయిలో ఎలావున్నా రాష్ట్రంలో మాత్రం తెలుగు దేశం దాని మిత్రపక్షాలు నిన్న మొన్నటి దాకా కలిసికట్టుగా కాంగ్రెస్‌ను ఢీ కొంటు న్నాయి. దీనివల్ల కాంగ్రెస్‌కు వ్యతిరే కంగా వుండే ప్రతిపక్షాల ఓట్లు చీలి పోకుండా వుండేవి. కానీ ప్రస్తుతం పరి స్థితుల్లో సొంతంగా ఎవరికుంపటి వారు పెట్టుకునే ఆలోచనలో వున్నారు. భార తీయ జనతాపార్టీ, జనతాదళ్ (ఎస్) పార్టీలు సొంతకాళ్ళమీద నిలబడనున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో తమపార్టీ పోటీ చెస్తుందని జనతాదళ్ (ఎస్) రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ జైపాల్‌రెడ్డి గట్టిగా అంటున్నారు. దాదాపు బి జె పి కూడా ఇదే మార్గంలో వున్నప్పటికీ 30 నుంచి 35 స్థానాలకు మాత్రమే ఆపార్టీ పరిమితమయ్యేట్లు కన బడుతోంది.

జనతాదళ్ (ఎస్) నిన్నగాక మొన్న రాజకీయ అవకాశవాదంలో పుట్టిన పార్టీ కాబట్టి దానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతా లలో కనీసం పార్టీ శాఖలుకూడా లేవు. ఇక ఓట్ల విషయానికొస్తే రేపు జరుగబోయే ఎన్నికల్లోగానీ దాని ' రంగు ' తెలీదు. బి. జె. పి. విషయానికొస్తే రాష్ట్రంలో అక్కడక్కడా ఆ పార్టీకి ఓట్ల బ్యాంకు వుంది. అయితే విస్తృత సంఖ్యలో ఓట ర్లుండే లోకసభ ఎన్నికల్లో గెలుపు, ఓట ములను నిర్ణయించే స్థాయి ఆ పార్టీకి వుందా అంటే... అనుమానమే. ఉత్తరా దిలో రామజన్మ భూమి ప్రతిస్పందన కొంతవరకు ఆ పార్టీకి లాభించవచ్చేమో గాని, రాష్ట్రంలో మాత్రం దాని ప్రభావం అంతగా వున్నట్లులేదు. ఒంటరిగా పోటీ చేసే పక్షంలో బి. జె. పి. కనీసం ఒక్క స్థానమైనా గెలుస్తుందనడానికి అవ్వితమైన ఆధారాలేమీలేవు.

రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల నేటి దృశ్యం

ఇక తెలుగుదేశం విషయానికొస్తే ఈ సారి ఎన్నికల్లో రాష్ట్రంలోని జనతాదళ్, వామపక్షాలతో సీట్లసర్దుబాటు చేసుకొనే అవకాశంవుంది. రద్దయిన లోకసభలో తెలుగుదేశానికి కేవలం రెండు స్థానాలు మాత్రం దక్కాయి. దాని మిత్రపక్షాలుగా పోటీచేసిన బిజెపి, జనతాదళ్, వామపక్షా లకు కనీసం ఒక్కస్థానంకూడా దక్క లేదు. ఎవరితో సంబంధంలేకుండా ఒంట రిగా నిలబడిన ఎమ్జ్ఐఎమ్ మాత్రం హైదరా బాదు లోకసభస్థానాన్ని సొంతం చేసుకో గలిగింది.

ఈసారి ఎన్నికల్లో తమ పరిస్థితి బాగా మెరుగుపడగలదని తెలుగు దేశంపార్టీ నాయకులంటున్నారు. మిత్రపక్షాలకు వదిలినసీట్లు మినహాయించి తమ పార్టీకి కనీసం 20 నుంచి 25 స్థానాలు రావడం ఖాయమన్న ధీమా ఆ పార్టీనాయకుల్లో కనబడుతోంది. 14 నెలంకాలంలో రెండు స్థానాలనుంచి ఇరవై స్థానాలకు ఎదగడా నికి దోహదపడే పరిస్థితులేమిటో అర్థం కావడ లేదు ఏడేండ్లు రాష్ట్రంలో తిరుగు లేని అధికారం చెలాయించిన 'దేశం' నాయ కత్వంలోగానీ, అల్లుళ్ళ గిరులాటల్లోగాని ఏమాత్రం మార్పులేదు. కాకపోతే గత ఏడాదికాలం చెన్నారెడ్డి పాలన దుష్పరి ణామం తమకు లాభించగలదన్న గుడ్డి నమ్మకం ఆ పార్టీ నాయకుల్లో వున్నట్లు కనబడుతోంది. అయితే గత మూడు నెలల జనార్దనుని పరిపాలనలో చెన్నారెడ్డి పాపాలు కాతావరకు ప్రక్షాళన కావడం వల్ల తెలుగుదేశంపార్టీ విజయావకాశాలను శంకించాల్సివస్తోంది. అయితే 'కింతపడ్డా పైచేయి మాదే' అన్నట్లు రెండు స్థానాలకుమించి కనీసం ఒకటి రెండు పెరిగినా ఆపార్టీ పరిస్థితి మెరుగుపడి నట్లవుతుంది.

సి పి ఐ, సి పి ఎం విషయానికొస్తే స్వతంత్రంగా పోటీచేసి గెలిచే సత్తా ఆ పార్టీలకు లేదు. తెలుగుదేశం పుణ్యమా అంటూ కనీసం చెరొక స్థానంగెలుచుకున్నా ఆ పార్టీలకు ఘనవిజయమే అవుతుంది. ఇక మజ్లిస్ పార్టీ ఈసారి లోపాయకారిగా నైనా తెలుగుదేశంతో పొత్తు పెట్టుకొని కనీసం వున్న స్థానమైనా దక్కించుకోవా లనుకుంటోంది

—కారవ 8 వ పేజీలో

జమీన్‌రైతు

చౌతాలాలు పోవాలి!

హర్యానాలో దేవీలాల్ సార్థకతనయుడు చౌతాలా ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి అయ్యాడు. హర్యానాలో ముఖ్యమంత్రుల మార్పు తతంగం బొమ్మల పెండ్లి లాగనే వుంటున్నది గానీ, ప్రజలకు, రాజ్యాంగానికి బాధ్యత వహించే ప్రభుత్వ వ్యవహారంగా లేదు. హర్యానా ఎంత సంపన్న రాష్ట్రమో, రాజకీయ నైతిక ప్రమాణాలకు సంబంధించి అంత అధ్వాన్న ప్రదేశంగా కనపడుతున్నది. ఆనాడు 'ఆయారాం గయారాం' నినాదాన్ని దేశానికి ఇచ్చినవాడు భజన్‌లాల్; ఇప్పుడు ముఖ్యమంత్రి మార్పును బొమ్మలాటగా మార్చినవాడు చౌతాలా!

చౌతాలా రెండుసార్లు అప్రతిష్ఠపాలై అవమానంతో ముఖ్యమంత్రి గద్దె నుండి దిగిపోవలసివచ్చింది. మొదటి పర్యాయం పితృమూర్తి దేవీలాల్ జనతాదళ్ ప్రభుత్వంలో ఉపప్రధాని అయినప్పుడు శాసనసభా పార్టీలో లాంఛనంగానైనా ఎన్నుకోబడకుండా, శాసన సభ్యుడు కాకుండా ముఖ్యమంత్రిగా ఢిల్లీ తో పట్టాభిషిక్తుడైనాడు. మేహం ఉపఎన్నికలో తాను అభ్యర్థిగా వుండి, హింసాకాండతో ప్రజలను భయభ్రాంతులనుజేసి, తాను ఎన్నికగుటకు విఫలప్రయత్నం జేసి, ప్రజాభిప్రాయం వుప్పెనగా వ్యతిరేకంకాగా పదవి నుండి నిష్క్రమించక తప్పలేదు. తర్వాత మరో నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికై రెండవసారి ముఖ్యమంత్రిత్వ పదవిలో కూర్చున్నాడు. మేహం ఎన్నిక దురంతాలపై న్యాయవిచారణకు వుత్తరువుకాగా, అప్పుడూ పదచ్యుతి అనివార్యమైంది. కేంద్రంలో జనతాదళ్ (ఎస్) ప్రభుత్వం పతనమై, పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్న నేడు మళ్లా మూడవసారి ఆకస్మాత్తుగా ఆ పదవిలో ఎగిరి కూర్చున్నాడు. ఫిరాయింపుల చట్టం ద్వారా కొందరు సభ్యులు అనర్హులుగా ప్రకటించబడగా, బలాన్ని కోల్పోయి శాసనసభ రద్దుకు సిఫార్సు చేయడం ద్వారా పెద్ద నాటకం ప్రారంభించాడు చౌతాలా.

చౌతాలా మూడవసారి ముఖ్యమంత్రి కావడం మామూలుగా జరిగిందికాదు; దీని వెనుక పెద్ద కుట్ర వుంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా చౌతాలాను కొనసాగించి, అతని ప్రభుత్వ పర్యవేక్షణలో పార్లమెంటు శాసనసభ మధ్యంతర ఎన్నికలు జరిపించి, అధికారం దేవీలాల్ దేవిడి నుండి దాటిపోకుండా చూడడమే ఈ కుట్ర వుద్దేశ్యంగా వుండాలి. ఈ కుట్రలో ప్రధాని చంద్రశేఖర్ హస్తం లేదని అనుకోలేము. కుట్రలో భాగస్వామి కాకుంటే హర్యానాలో ముఖ్యమంత్రి మార్పును, ఆయన వ్యతిరేకించి వుండాలి; కనీసం ఆ తొందరపాటును ఖండించి వుండాలి.

చౌతాలా నీతిబాహ్యుడు, గూండాభ్రష్టుడు, పరమ క్రూరుడైన రాజకీయవాదిగా అపఖ్యాతిపాలైనాడు. ఆ మాయలఫకీరు ఆధ్వర్యంలో పార్లమెంటు, శాసన సభలకు మధ్యంతర ఎన్నికలు జరగడమంటే — మేహం అనుభవం దృష్ట్యా — ఆ రాష్ట్రాన్ని కసాయివానికి అప్పగించడమే అవుతుంది. నందిని పందిజేసి, మసిబూసి మారేడుకాయ జేసినట్లు ఓటమిని గెలుపుగా మార్చించి అధికారాన్ని హస్తగతం చేసుకోగలిగిన సాహసి చౌతాలా. అందువల్లనే జాతీయ రాజకీయపార్టీలన్నీ చౌతాలా ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగకూడదని కోరుతున్నాయి; అతని ప్రభుత్వం క్రింద ఎన్నికలు జరగకూడదని వాంఛిస్తున్నాయి; హర్యానాలో వెంటనే రాష్ట్రపతిపాలన విధించవలసిందిగా కోరుతున్నాయి. పరస్పర విరుద్ధమైన పార్టీలన్నీ ముక్తకంఠంతో ఈవిధంగా కోరుతున్నాయంటేనే అతను ఎంత ప్రమాదకరమైన రాజకీయవాదిగా భావిస్తున్నాయో, అతని పెత్తనంలో ఎన్నికలు ఏ పరిస్థితిలోనూ సక్రమంగా న్యాయంగా జరగడానికి వీలులేదని ఎంతగా భయపడుతున్నాయో విదితమవుతుంది.

ప్రజాభిప్రాయాన్ని రాష్ట్రపతి మన్నించితీరాలి; చౌతాలా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి, రాష్ట్రపతిపాలనలో ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేట్లు చూడవలసిన ధర్మం శ్రీ వెంకటరామన్ మీదవుంది. ప్రధాని చంద్రశేఖర్ కూడా ఈ విషయంలో బురదలో కాలువేయకూడదు. పార్లమెంటును కాంగ్రెస్‌పార్టీ బహిష్కరించినకారణంగా ప్రధానిత్వానికి రాజీనామాయిచ్చి, పదవిని స్వచ్ఛాభిప్రాయంగా వదలినప్పుడు చంద్రశేఖర్ పట్ల ప్రజల్లో గౌరవభావం ఏర్పడింది. ఇప్పుడు చౌతాలా కొనసాగింపు విషయంలో పొరపాటుచేస్తే ఆ మంచిపేరు తుడుచుకొనిపోతుంది. అందువల్ల చంద్రశేఖర్ కూడా హర్యానాలో రాష్ట్రపతిపాలన విధింపుకు ప్రయత్నించడం వారి విధి.

ఏమైనా రాజకీయాలలో చౌతాలా వంటివారు చీడపురుగులు. అటువంటివారిని ప్రజలే రాజకీయాల నుండి వెలివేయడం వుత్తమంగా వుంటుంది.

జమీన్‌రైతు

23-3-1941

12 పేజీలు అణా

నెల్లూరు నుండి బళ్ళారికి

నెల 26 వ మధ్యాహ్నం 12½ గం. ప్రాసెంజరు బండిలో సత్యాగ్రహి శ్రీ ముత్తరాజు గోపాలరావుగారిని నెల్లూరు సబ్‌జైలు నుండి అలీపురు (బళ్ళారి) జైలుకు తీసుకుపోయిరి.

నెల్లూరు మున్సిపల్ కమీషనర్

ప్రస్తుతం కమీషనర్‌గా వున్న అన్నదేవుల రామచంద్రారెడ్డిగారు తిరిగి తహసీల్దారయ్యెదరట. ఇది ఉద్యోగరీత్యా జరిగిన సాధారణ మార్పే యంటున్నారు.

మార్చి 31 వ తేదీన సత్యాగ్రహాలు

రేపాళం దశరథరామరెడ్డిగారు ఉదయం 10 గంటలకు నెల్లూరులోను, శ్రీ మేనకూరు సీతారామరెడ్డి బుచ్చిలో ఉదయం 8 గంటలకు, శ్రీ కోవి [illegible] వయ్యాలాయుడు ఉదయగిరి తాలూకా [illegible]లోను సత్యాగ్రహం చేసెదరు.

విక్టోరియా రూపాయలు చెల్లవు

విక్టోరియా రూపాయలు, అర్థరూపాయలు 31-3-41వరకూ ఖజానా ఆఫీసుల్లో తీసుకుంటారు. తర్వాత చెల్లవు గాని 30-9-41 వరకూ గవర్నమెంటు ట్రెజరీ, పోస్టాఫీసుల్లోను మాత్రం తీసుకుంటారు.

50 ఏళ్ల క్రితం ఈ వారం

రిజర్వు బ్యాంకు ఆఫీసుల్లో మాత్రం తిరుగా ప్రస్తుతపు ఉత్తర్వులవరకూ తీసుకుంటారు.

బాలా క్లబ్

పై క్లబ్‌వారు ప్రొద్దుటూరు వైశ్య ప్రముఖులైన శ్రీ కొప్పరపు సుబ్బయ్యగారికి విందొసగిరి. చాలమంది పుర ప్రముఖులు ఆహ్వానింపబడిరి. ఆసమయమున క్లబ్‌వారి తరఫున శ్రీ చుండూరి కన్నయ్యశెట్టిగారిచే 'దక్షన్ వైశ్య' పత్రికా సంపాదకులైన శ్రీ [illegible] సుబ్బరాయుడు గారిచే సన్మానపత్రము సుబ్బయ్యగారికి సమర్పించబడినది.

నెల్లూరు ఆర్యసమాజం

పై సమితి 12 తేదీన ఏర్పాటైంది. అధ్యక్షులు - శ్రీ వట్టిపర్తి దంచేటి రావు. కార్యదర్శి - పి. శ్యాం [illegible] కోశాధికారి - చుండూరి లక్ష్మణ[illegible] కార్యవర్గ సభ్యులు - వుత్తేటి సుబ్బారావు, గాజుపల్లి ఆదిశేషయ్య.

కావలిలో సత్యాగ్రహం

శ్రీ వెదలపాక లక్ష్మీకాంతరావు గారు ఏప్రెల్ 2 తేదీన సత్యాగ్రహం చేసెదరు.

ఉగాది

ప్రాణ బల్ పునట్ల జక్డెదమ
సంగ్రామ బునా వీర శ
ర్మాదీ కాముకులై భరతనయ లల్లా
సంబునా దేశ వా
గ్విదా నమ సేయవమ్మ జననీ
స్వేర్చా దరిద్రాణమో
క్షోదీస్వర్గకవాట బంధనము విచ్చునా
నూత్నవర్షంబులోన

—రాయప్రోలు సుబ్బారావు

వీధిదీపాలకీవినియోగదార్ల కోర్టు

దర్గామిట్ట రాజరాజేశ్వరి దేవాలయం వెనుకవీధిలో, స్ట్రీట్‌లైట్లు రెండునెలలకు పైనుంచి వెలగడంలేదు ఇక్కడ మెర్క్యురీ బల్బులు బిగించాలట; అవి స్టాకులేవట; రూల్సు ప్రకారం ఆ స్తంభాలకు మెర్క్యురీ తప్ప, మామూలు బల్బులు బిగించడానికి లేదట. ఏళ్ళరూల్సు పుణ్యమా అని పోస్టల్ కాలనీ వాసులు చీకట్లో మ్రగ్గుతున్నారు. ఇంకొకప్రక్క రాత్రిపూట ఆ వీధిలో నడిచే ఆడవాళ్ళకు భద్రతలేకుండా పోయింది మెడలోని నగలు పెరక్కొని పెద్దాస్పత్రి గోడదూకి పారిపోతున్నారు. ఇంజనీరుగారిని అడిగితే సమాధానంలేదు చివరకు వినియోగదారుల కోర్టులో కేసు దాఖలుచేశాను. వీధిదీపం వెలిగించుకోవడానికికూడా వినియోగదారుల కోర్టుకు పోవలసిరావడం న్యాయమా? మునిసిపల్ కమీషనర్‌గారూ ఆలోచించండి

నెల్లూరు —పి. వి. కృష్ణారావు (రిటైర్డ్ డి ఆర్ ఓ)

టౌనుబస్సుల్లో స్త్రీలపాట్లు

టౌనుబస్సులో మహిళలకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించాలన్న నిబంధన ఆచరణలో అమలుకావడంలేదు మరీ ముఖ్యంగా ప్రైవేటు బస్సుల్లో స్త్రీలకు సీట్లే దొరకడంలేదు చిన్నపిల్లలను ఎత్తుకొనివున్న స్త్రీలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడవలసివస్తున్నది. బస్సీటుకు ముందుకు వెనక్కూ వాలుతూ, తంటాలుపడుతూ నిలబడే ఆడవారి అవస్థను అవకాశంగా తీసుకొని, కొందరు మగపురుగులు నీచంగా ప్రవర్తిస్తున్నారు

సిటీలలో అయితే ఆడవారు బస్సెక్కగానే తాము లేచినిలబడి సీటు ఇస్తుటారు

జనవాణి

మగవారు. ఇక్కడివారిలో అంతటిసంస్కారం కన్పించడంలేదు ఆర్ టి ఓ గారైనా చర్యతీసుకొని, స్త్రీలపట్ల నిబంధనను ఖచ్చితంగా అమలుజరపాలి

నెల్లూరు —ఎస్ పద్మ

తెలుగుగంగ టెండర్ల గతేమిటి?

తెలుగుగంగకు సంబంధించి గత మార్చి నెల 9 తేది కొన్ని టెండర్లు పిల్చారు. మొన్న ఫిబ్రవరిలోనూ టెండర్లు జరిగాయి. ఏ టెండరు విషయంలోనైనా కాంట్రాక్టరుకు పని అప్పగించేది లేనిది 3 నెలల లోపల నిర్ణయించాలి కాని ఐదునెలలు గడచినా వీటివిషయంలో అధికారులు అనిర్ణయంగావున్నారు. ఈ పనులు వస్తాయా లేక వేరేపనులు వెతుక్కోవాలా అనేసందిగ్ధంలో కాంట్రాక్టర్లు సతమతమైపోతున్నారు. ఇంకొకప్రక్క వీటికి డిపాజిట్ల రూపంలో లక్షలాది రూపాయల డబ్బు నిల్చిపోయివుంది. చేసినపనులకు బిల్లులు రాక రెండు డిపాజిట్లలో డబ్బు ఇరుక్కొనిపోయి కాంట్రాక్టర్లు పడేకష్టాలు అన్నిన్నికావు సంబంధిత అధికారులు ఈ దుస్థితి గమనించి, తక్షణం టెండర్ల విషయంలో ఒక నిర్ణయానికి రావాలని మనవిచేసున్నాను

నెల్లూరు —డి. మధుసూదనరెడ్డి
కార్యదర్శి, తె. ఆర్. ఛాంబర్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

వడ్డీ రాయితీ ఏది?

గత ఆర్థిక సంవత్సరంలో సహకార రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఐదున్నరశాతం

—కొరవ 10 వ పేజీలో

ఎడగారుకు కొన్ని వరి రకాలు

నెల్లూరు జిల్లాలో ఎడగారు సాగుకు ఉపయుక్తమగు వరిరకాలను దిగుబడిని బట్టి చూస్తే, మసూరా వ స్థితులలో అయితే రా!! ఎన్.ఎల్.ఆర్. 18969 (పుష్కల) ఎన్. ఎల్. ఆర్ 28708 ఎం.టి.యు 7014: తుంగ్రోవైరస్ ఉధృతంగా వచ్చే ప్రాంతాలకు ఐ.ఆర్ 36 ఆర్.జి.ఎల్. 7288 అనుకూలంగా వుంటాయి.

రా!! (బి. యన్-1/కో-29) కాలపరిమితి 115 రోజులు. హెక్టారుకు 5.5-6.0

> **డాక్టర్ పి రాఘవరెడ్డి**
> (నెల్లూరు వరి పరిశోధనా స్థానం)

టన్నుల (మసూరు 8 పుట్లు) దిగుబడి నివ్వగలదు. గింజ ముతకగా వుంటుంది. నీటి ఎద్దడిని, [illegible] మరియు [illegible] లోపాలను తట్టుకోగలదు. పంటకాలంలో తడిని మొలకెత్తే స్వభావముంది. అగ్గితెగులును, తుంగ్రోవైరస్ తెగులును తట్టుకోలేదు.

యన్. ఎల్. ఆర్.. 18969: సోనా మరియు స్థానిక రకాల సంకరణకు చెందిన ఈ రకము యొక్క కాలపరిమితి 105 రోజులు. మొక్కలు మధ్యస్థ పొడవుగా యుండి పైరు పడిపోదు. హెక్టారుకు దిగుబడి 6 టన్నుల (మూడుపుట్లు) వరకు యుండును. గింజ నాణ్యత కలిగివుంటుంది. అగ్గితెగులు, తుంగ్రోవైరస్‌ను తట్టుకోగలదు. అధికారికంగా విడుదల చేయబడని 'పుష్కల' పేరుతో సాగులోనుంది.

ఎన్. ఎల్. ఆర్.-28708: ఈ రకము బి 84, ఓ 20ం సంకరణ వలన వచ్చింది. మొక్కలు మధ్యస్థ పొడవుతో యుండి, పైరు పడదు. పంటకాలము 112 రోజులు. గింజ నాణ్యత కలిగి హెక్టారుకు దిగుబడి 5.5-6.0 (మసూరు 8 పుట్లు) టన్నుల నివ్వగలదు. అగ్గితెగులు, తుంగ్రోవైరస్‌లకు తట్టుకోలేదు. ఈ రకాన్ని అధికారికంగా ఇంకా విడుదల చేయలేదు; రైతుల సాగులో మాత్రం వుంది.

ఎం. టి. యు.-7014: (రా?/ఐ ఇ టి-7882) ఈ రకం కాలపరిమితి 125 రోజులు. మొక్క పెరుగుదల మధ్యస్థంగా వుంటుంది. పైరు పడదు. గింజ నాణ్యతతో పొడవుగా వుంటుంది. దిగుబడి హెక్టారుకు 7 టన్నుల వరకూ (మూడుపుట్లకు మించి) వుంటుంది. అగ్గితెగులు కొంతవరకు తట్టుకొంటుంది. కానీ తుంగ్రోవైరస్ తెగులును తట్టుకోలేదు, ఈ రకం రైతుల పొలాల్లో "పెద్ద ప్రదర్శనం" దశలోనుంది

ఐ. ఆర్.-36: (ఐ. ఆర్. 1561-228-1-2/ఐ. ఆర్. 24-4/ ఒరైజా

—కొరవ 11 వ పేజీలో

కొళాయిల్లో డ్రైనేజి నీళ్లా?

ఎండాకాలం వస్తే ముఖ్యంగా రెండు కొరతలు పల్లెల్లోనే కాదు, పట్టణాల్లోనూ వేధిస్తాయి. ఒకటి విద్యుత్ సరఫరా కోత, రెండవది నీటికొరత. నెల్లూరు టవున్ కూడా ప్రవేశించే ఈ రెండు కొరతలతో బాధపడవలసిందే. ఈ కొరతల నుండి విముక్తి ఈ శతాబ్దంలో మాయగలిగేట్లు లేదు; ఈ శతాబ్దపు వారసత్వంగా 21 వ శతాబ్దానికి సంక్రమించవలసిందే!

నెల్లూరులో నీటికొరత ఒక సమస్య అయితే, నీటికాలుష్యం మరొక ప్రమాదకరమైన సమస్యగా తయారైంది. కొళాయి నీళ్ళు శుభ్రంగా వుండడం లేదని, మురికిగా వుంటున్నాయని, కొన్ని ప్రదేశాల్లో అయితే డ్రైనేజీనీళ్ళు కొళాయిలలో దుర్గంధభూయిష్టంగా వుంటున్నాయని [illegible]. ఉదాహరణకు రామలింగాపురంలో డ్రైనేజి నీళ్ళు వస్తాయట; తెలియక అవి నోట్లో పోసుకుంటే, ఆ నీళ్ళు పోయినంతదూరం నోరు పుండు అయిపోయిందట. టవున్‌లో ఇతర వదే కాలంలో కూడా నీళ్ళు చల్లగా మురికిగా లేకపోయినా, కలుషితమైనందువల్ల విరేచనాల వంటి వ్యాధులు వస్తున్నాయని చెపుతున్నారు. ఎండకాలంలో విరేచనాలకు కొంత కారణమైతే కలుషితపు నీళ్ళు దానికి తోడవుతాయి. విరేచనాలేకాదు, కొళాయిలలో వచ్చే కలుషితపు నీరు త్రాగినందువల్ల పౌరులు ఇతర వ్యాధులకు కూడా గురిఅవుతున్నారని వినబడుతున్నది.

డ్రైనేజి గొట్టాలలో ఎక్కడ లీక్ వుందో, అవి కొళాయిగొట్టాలలోకి ఎట్లా వస్తున్నాయో, ఈ విధంగా టవున్‌లో ఏఏ ప్రదేశాలలో జరుగుతున్నదో మునిసిపల్ ఆరోగ్యశాఖ సమగ్రంగా దర్యాప్తు జరపడం అవసరం. టవున్‌లోని వివిధ ప్రదేశాలలో అక్కడక్కడ కొళాయి నీళ్ళ శాంపిల్ తీయించి, పరీక్షలు చేస్తే లోపం ఎక్కడో తెలిసిపోతుంది. అప్పుడు తగిన చర్యలు తీసుకొని పౌరులకు కొళాయిల ద్వారా మురికినీటిని సరఫరా చేసే మహాత్కార్యానికి స్వస్తి పలికే అవకాశముంటుంది. మునిసిపల్ ఆరోగ్యశాఖ వెంటనే అప్రమత్తం కావాలి!

సింహపురి

సంతపేట, తూకుమానుమిట్ట, గిడ్డంగి వీధి, చిన్నబజారు, కామాటివీధి, [illegible] వారివీధి వగైరా ప్రాంతాలలో అప్పుడే త్రాగేనీటికి కటకటగావుందని మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పి ఆనందరావు వ్రాస్తున్నారు. మార్చిలోనే ఈ విధంగా

—కొరవ 11 వ పేజీలో



21 తేది క్రికెట్ కెప్టెన్ అజహరుద్దీన్‌కు నెల్లూరు వి. ఆర్. కాలేజి మైదానంలో సింహపురి సేవాసమితి సన్మానం. కుడివైపు కలెక్టరు కె. రాజా, ఎడమవైపు ఆనం వివేకానందరెడ్డి మధ్యలో అజహరుద్దీన్.

కృషి విజ్ఞానకేంద్రం-

కావలిలో నెలకొల్పవలసిందిగా బెజవాడ పాపిరెడ్డిగారి సూచన

కావలిలోని వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఒక కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి చేసిన సూచనను కేంద్ర వ్యవసాయశాఖ పరిశీలనకు స్వీకరించింది. పాపిరెడ్డిగారు ఈ ప్రతిపాదనను కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ దేవీలాల్‌కు పంపారు. ఆయన దాన్ని వెంటనే పరిశీలించమని ఆదేశాలిస్తూ సంబంధిత అధికారులకు పంపారు. ఇది జరిగింది ఫిబ్రవరిలో. ఈ ఎన్నికల గొడవల్లో ఇటువంటి ప్రతిపాదనలు దుమ్ముకొట్టుకపోవడం సహజం. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరిగి శ్రద్ధ తీసుకొని ఢిల్లీలో కాగితాలు కదిలించే వాడుంటేనే దీనికి మోక్షం సిద్ధిస్తుంది.

కృషి విజ్ఞాన కేంద్రంలో మత్స్య పరిశ్రమ, పశుపోషణ, పండ్లు కూరగాయల పెంపకం వంటి వాటన్నింటిపై రైతులకు శిక్షణ ఇవ్వాలన్నది పాపిరెడ్డిగారి ప్రతిపాదన సారాంశం.

కలిచేడు మైకాసంస్థ రిటైర్డ్ టీచర్ల దీక్ష

సైదాపురం మండలం, కలిచేడులోని మైకా కార్మిక సంక్షేమ సంస్థకు సంబంధించిన నలుగురు రిటైర్డ్ టీచర్లు ఏప్రెల్ 1 తేది నుంచి నిరాహారదీక్ష చేయాలని సంకల్పిస్తున్నారు. పి. సుబ్బరామయ్య, శ్రీమతి పి. విమలమ్మ, ఎల్. రమణయ్య, డి. వి. సుబ్బారావు అనే నలుగురు టీచర్లు 1989-90 మధ్యకాలంలో రిటైరైనారు. రెండేళ్ళు దాటుతున్నా వీరిలో ఒక్కరికీ పెన్షన్, గ్రాట్యుటీ వంటి రిటైర్మెంట్ సదుపాయాలేవీ చేతికందలేదు. కేంద్ర ప్రభుత్వం అనుసరించే సాంప్రదాయం ప్రకారం రిటైరైన నెలలోపలే అన్ని మంజూర్లు జరిగిపోవాలి. రిటైరైన రోజే, ఆ ఉద్యోగికి రావలసిన పెన్షన్ వగైరా లన్నీ చేతిలో పెట్టి పంపిన సందర్భాలూ వున్నాయి అటువంటిది రిటైర్మెంట్ జరిగిన రెండేళ్ళ తర్వాత, ఉద్యోగులు తమకు రావలసిన పెన్షన్ కోసం సత్యాగ్రహం చేయవలసి వస్తున్నదంటే, ఇక ఆ కార్మిక సంస్థ ...

ఎంత దుర్వ్యవస్థగా వుందో అర్థం చేసుకోవచ్చు.

కేంద్ర ప్రభుత్వ అధికారులవరైనా జోక్యం చేసుకొని ఈ సంస్థ అస్తవ్యస్త పరిస్థితిని సరిదిద్దుతారా?

భవనంవున్నా సిబ్బంది లేని కోట సబ్ ట్రెజరీ

కోట గ్రామంలో సబ్ ట్రెజరీని తక్షణం పనిచేయించాలని, కోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పెళ్లేటి గోపాల్ రెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు దాఖలు చేశారు.

1989 లో ఈ సబ్ ట్రెజరీ మంజూరైంది. ఆ ఏడాదే 6 లక్షల ఖర్చుపెట్టి పక్కా భవనం కట్టారు. అప్పటి రోడ్ల మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి భవనానికి రిబ్బను కూడా కత్తిరించారు. కాని ఆ తర్వాత దాన్ని పట్టించుకున్నవారులేరు. భవనమైతే కట్టారుగాని, సిబ్బందిని నియమించలేదు. ఫలితంగా కార్యాలయం పని ప్రారంభం కాలేదు భవనానికి తాళాలు పెట్టేశారు. ఈ రెండేళ్ళనుంచి కాళీ దొడ్డితో, దెయ్యాల కొంపలాగా పడివుంది. ట్రెజరీ కార్యకలాపాలన్నీ యధా ప్రకారం గూడూరులో జరుగుతున్నాయి.

ఆఫీసు మంజూరై, భవనం నిర్మించి కూడా, సిబ్బంది లేదన్నసాకుతో రెండేళ్ళ పాటు ఆఫీసును మూసివుంచడం ప్రభుత్వానికే పరువు ప్రతిష్టా



వి ఆర్ కాలేజి 'మేరుపర్వతం' ఆనం సుబ్బరామరెడ్డి (బుల్లారెడ్డి) రిటైరైన సందర్భంగా మెక్లిన్స్‌క్లబ్ తరఫున సన్మానిస్తున్న జిల్లాజడ్జి వీరరాఘవరావు

చలపతిరావు అకాడమీకి అందరి ప్రశంసలు

విద్యాసంస్థంలో ఉన్నత ప్రమాణాల స్థాపనకు రాను ప్రిన్సిపల్‌గా వున్నంత కాలం రాజీలేని ప్రయత్నం చేసిన శ్రీ వై. వి. చలపతిరావుపై, ఆయన సూర్కారు వార్షికోత్సవంలోనే మరోసారి ప్రశంసా వర్షం కురిసింది. రావూస్ అకాడమీ పేరుతో కావలిలో ఒక విద్యాసంస్థ స్థాపించి, రిటైర్మెంట్ తర్వాత కూడా తన విద్యా బోధనా వ్యాసంగాన్ని విడవకుండా కొనసాగిస్తున్న శ్రీ చలపతిరావుకు ఇటువంటి ప్రశంసలు. సరా, రాబ మామూలే!

అకాడమీ వార్షికోత్సవసభకు ఎమ్మెల్యే శ్రీ యానాదిరెడ్డి అధ్యక్షతవహించారు. ప్రస్తుతంలో ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో కోచింగ్ సెంటర్ వ్యాపారం వ్యామోహం పెరిగిపోతున్నాయని బాధపడ్డారాయన. జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు ముఖ్య అతిథ్యం నెరపుతూ, పిల్లలకు

—కొరవ 10 వ పేజీలో

★ జిల్లా వార్తలు ★

పెన్షన్ కోసం కలిచేడు రిటైర్డ్ టీచర్ల నిరాహారదీక్ష

కావలి రావూస్ అకాడమీకి పెద్దలందరి ప్రశంసలు

నెల్లూరు ముచ్చట్లు

విహార్షకుడు

పార్లమెంటుకు అభ్యర్థుల పోటీ

నెల్లూరు పార్లమెంటు సీటుకు [illegible] పాటీ చేసిన అభ్యర్థులు [illegible] ఉన్నారు. వరిమందిలో హైదరాబాద్‌లో మకాం పెట్టి వున్నారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క నాయకుడు సిఫార్సు వుంది. ముఖ్యమంత్రి తరవాత [illegible] ఎవరిపై ప్రసరిస్తుందో తెలియదు.

నెల్లూరు సీటుకు గత అడ పర్యాయాలు 'మాల' అభ్యర్థులే ఎంపికైనారని; ఈసారి 'మాదిగ' కులస్థులకు అవకాశం ఇవ్వడం న్యాయమని ఆ వర్గీయులు వాదిస్తున్నారు. హైదరాబాదు ఉస్మానియాలో డాక్టరుగా వున్న [illegible] రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ ఎస్. [illegible] శ్రీవతి [illegible] తమ అర్థిగా ప్రతిపాదిస్తున్నారు.

కావలి మునిసిపాలిటీకి నూకలు చెల్లిపోయాయి

కావలి మునిసిపల్ కౌన్సిల్ [illegible] యుష్షతో తనువు చాలించింది. 28 తేది ఉదయం పదకొండున్నర గంటలకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుతో మునిసిపాలిటీ రద్దు అయిపోయింది. ఎంతటి [illegible] వారాసరంలో డాక్టర్ ఎల్. వెంకటేశ్వర నాయుడు ఛైర్మన్‌గా [illegible], అంతటి అవమానకర రీతిలో పదవీ భ్రష్టులైనారు.

మునిసిపాలిటీకి సంబంధించిన 74 లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై అధికారుల దర్యాప్తు జరిపి, నిజమని ధృవీకరించడంతో ప్రభుత్వం [illegible] జారీ చేసింది. ఎమ్మెల్యే శ్రీ [illegible] రెడ్డి రాజకీయంగా [illegible] విజయమిది. 98 మంది సభ్యులుగల కౌన్సిల్‌లో 16 మంది కాంగ్రెసీయులు; మిగతా [illegible] తెలుగుదేశీయులు కావడంతో, ఎమ్మెల్యేకు మునిసిపాలిటీపై పట్టు చిక్కలేదు. అన్నీతిలో పాటు, ఈ రాజకీయ కారణం కూడా కౌన్సిల్ రద్దును ప్రేరేపించి వుండొచ్చు.

వరస అంటే ప్రజాసేవకు అంకితం కావడానికి, మర్యాదలకు, [illegible] కానికి దర్పంగా ఉపయోగించుకునే ప్రజాప్రతినిధులు అంత నీచంగా ప్రవర్తిస్తున్నప్పుడు, ప్రజాస్వామ్యంపై వారికి గౌరవం లేనట్టేనని [illegible] సమర్థనీయమౌతుంది. ఈ గుణపాఠం [illegible] పై ఎన్నికలలో ఓటర్లు ఆలోచించి ఓటు వేస్తారా?

నెల్లూరు మునిసిపాలిటీపై దర్యాప్తుకు అధికారి

నెల్లూరు మునిసిపాలిటీలో కోట్ల రూపాయల మేరకు జరిగిన నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సీనియర్ జాయింట్ డైరెక్టర్ స్థాయి కలిగిన అధికారిని నియమించినట్లు తెలుస్తున్నది. బడ్జెట్ లో నిమిత్తంలేకుండా ఖర్చు పెట్టడం, కాంట్రాక్టు డివియేషన్స్ పేరుతో దాదాపు కోటి రూపాయల వరకు కాంట్రాక్టర్లకు అక్రమంగా బిల్లులు చెల్లించడం, ఒక పనికి నిర్దేశించిన నిధులను ఇతర పనులకు మళ్ళించడం వంటి స్పష్టమైన ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి.

పత్రికలకు లొంగకుండా దర్యాప్తు జరిపితే నెల్లూరుకూ కావలికి పట్టినగతే పట్టాయమని చెప్తున్నారు.

కలరా చావులు– శిక్ష అవసరంలేదా?

పడుగుపాడు పరిసర ప్రాంతాలలో ఉధృతంగా వ్యాపించిన కలరా మహమ్మారికి ఇద్దరు పసికందులు మృతిచెందారు. ఇది అధికారిక సమాచారం. అనధికారిక చావులసంఖ్య 4 దాదాపు 50 మంది ఈ వ్యాధికిగురై ఆస్పత్రిపాలైనారు.

కోవూరు "సురక్షిత" మంచినీటి ట్యాంకులోని కలుషిత నీరే ఈ ఘోరానికి కారణమని తేలింది. ట్యాంకుకు నీరు సరఫరా చేసే మెయిన్ పైప్ లైన్ పగిలి, గుంటపడడం; ఆ నీటికి బహిర్భూమికి వెళ్లేవారు వాడడం; కలుషితమైన నీరు పైపుల ద్వారా ట్యాంకులోకి ప్రవేశించి, కుళాయిలకు విడుదల కావడంతో ఇంత అనర్థం దాపురించింది. పైపెచ్చు, ఆ వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేసేవారులేక, లోపల మోకాటిలోతు బురద పేరుకొని వుందిదట.

పంచాయితీ సిబ్బంది, అధికారుల అలక్ష్యంవల్ల రెండు ప్రాణాలు బలైపోయాయి. ఆ అధికారులపై కఠినచర్య తీసుకొని, మృతుల కుటుంబాలకు వారి నుంచే పరిహారం ఇప్పిస్తే తప్ప, పంచాయితీ అధికారులకు పట్టిన సోమరితనపు జబ్బు వదలదు. ఇటువంటి సిబ్బందికి [illegible] వేసేటట్లు చట్టంతో మార్పు చేయడం అవసరమేమో!

యువతి ఆత్మహత్య

దర్గామిట్టకు చెందిన ఒక పదిహేడేళ్ళ యువతి నాలుగురోజుల క్రితం [illegible] కొండ దేవాలయం ఎదుట ఎండ్రిన్ తాగి ఆత్మహత్యచేసుకున్నది. వి.ఆర్. కాలేజీలో ఇంటర్ చదువుతున్నదట; మరో యువ[illegible]



బెజ్జవరపు రామిరెడ్డిగారి శతజయంతి సన్మానాన్నందుకున్న డాక్టర్ బోయి భీమన్న; ఆయనకు కుడివైపు రామిరెడ్డిగారి తనయ శ్రీమతి [illegible] అనసూయాదేవి, ఎడమవైపు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

తిలో కలిసి వరించాలనుకొందరు [illegible] దట; ద్దరూ ఎండ్రిన్ తాగారట. అక్కడిపూజార్లు అస్పత్రిలో చేర్పించటంతో [illegible] ప్రాణాలతో బయటపడింది.

చావు వంటి తీవ్ర నిర్ణయం తీసుకోడానికి వారిని ఏ పరిస్థితులు ప్రేరేపించాయో పాపం!

డాక్టర్ శివప్రతాపరెడ్డి

సేవాభినివేశం, వృత్తి పవిత్రతా స్పృహ కలిగిన కంటి డాక్టరు శ్రీ బి. శివప్రతాపరెడ్డి రోటరీ క్లబ్బు పక్షాన నల్లగుడ్డు మార్పిడిలో (కార్నియా గ్రాఫ్టింగ్) శిక్షణ పొందుటకు మేనెలలో ఆస్ట్రేలియా పోతున్నారు. ఆయన ఆ దేశంలో బహుశా మూడునాలుగు మాసాలు వుండవచ్చు.

డాక్టర్ శివప్రతాపరెడ్డి శిక్షణ పొంది వచ్చిన తర్వాత నెల్లూరులో రోటరీ క్లబ్ పక్షాన ఐ బ్యాంకు ప్రారంభిస్తారని అవసరమైన రోగులకు వుచితంగానే నల్లగుడ్డు మార్పిడి చేస్తారని తెలుస్తున్నది. దృష్టి ని ప్రసాదించడంకంటే మహోత్కృష్టమైన కార్యం మరొకటుండదు. ఇటువంటి సత్సంకల్పం కలిగినందుకు డాక్టర్ శివప్రతాపరెడ్డిని, రోటరీక్లబ్బును మిక్కిలిగా అభినందిస్తున్నాము.

బుచ్చి పాతవిద్యార్థులు

బుచ్చి హైస్కూలు పాతవిద్యార్థుల సమావేశాన్ని జూన్ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఏదైనా చిరస్మరణీయమైన కార్యక్రమం చేయాలనే తలంపు తమకు కలిగిందని, ఆ స్కూలు పాతవిద్యార్థులు ప్రకటిస్తూరూ

—తరువాత 7 పేజిలో

శ్రీనివాసులురెడ్డి

(మొదటిపేజీ తరువాత)

[illegible]

అయినా శ్రీనివాసులురెడ్డి చిన్న పెద్ద [illegible] ప్రయత్నిస్తున్నారు. [illegible] కాంగ్రెస్‌పార్టీలోని [illegible] శ్రీనివాసులురెడ్డి [illegible] ప్రయత్నిస్తున్నారు. జనార్దనరెడ్డి [illegible] గమ్మున చూసి వినోదిస్తున్నారు. [illegible] ఎమ్మెల్యేకూడా శ్రీనివాసులురెడ్డి [illegible] యోగించుకుంటున్నారు.

ఎన్నికల సమయంలో పార్టీలో వుండు పెడితే, టిక్కెట్ల పంపకంలో ముఖ్యమంత్రి మాటకు విలువంగ్గిపోతుందని, తద్వారా జిల్లాలో పార్టీ బలం తగ్గితే జనార్దనరెడ్డి [illegible] శ్రీనివాసులు రెడ్డి [illegible] పార్టీ [illegible] శ్రీనివాసులురెడ్డి, [illegible] ఎమ్మెల్యేలను కూడగట్టు [illegible] చెప్తున్నారు.

జనార్దనరెడ్డితో వ్యతిరేకంగా వున్నప్పటికీ, [illegible] శ్రీ [illegible] పార్టీ [illegible] ముఖ్యమంత్రికి [illegible] ఆయన వీరికి దూరంగా మసలుతున్నారు ★

మంత్రిత్వాలు

(మొదటిపేజీ తరువాత)

ముఖ్యమంత్రి [illegible] పార్టీకి కూడా [illegible] దీని నుంచి బయటపడటానికి వున్న ఒకే ఒక మార్గం మంత్రివర్గ విస్తరణ [illegible] ఎమ్మెల్యేలను [illegible] పరిస్థితి ఏర్పడింది.

అయితే మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి [illegible] ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ [illegible] జనార్దనరెడ్డి [illegible] ఎన్నికల సమయంలో ఇటువంటి ప్రయోగాలు చేయడం చాలా ప్రమాదకరమని [illegible] అయిన్ను హెచ్చరిస్తున్నారు ★

నెల్లూరు ముచ్చట్లు

(8వ పేజీ తరువాత)

[illegible] తెలియజేయవలసిందని [illegible] ఆర్. ఎ. [illegible] కోరుతున్నారు. తెలియజేయవలసిన [illegible] శ్రీ ఎం. చంద్రశేఖరయ్య, [illegible]

[illegible] సహాయం [illegible] ఆశిస్తాము.

లేబర్ వ్యవహారాలు

నెల్లూరీయుడైన శ్రీ [illegible] కార్మిక [illegible] కమిషనరుగా రిటైర్ అయ్యారు [illegible] లేబర్ చట్టాలకు సంబంధించి [illegible] కార్మికులకు సలహాలిచ్చుటకు నిర్ణయించుకున్నారు. వారి సేవలను వుపయోగించు కోదలచుకున్నవారు ప్రతిరోజూ ఉదయం [illegible] బృందావనంలోని అడ్వొకేటు శ్రీ శేషాచలం ఆఫీసులో కలుసుకోవచ్చు.

మరణం

[illegible] శ్రీ వుండి వెంకటరమణయ్య (74 సం) [illegible] (29 తేదీ) నెల్లూరులో మరణించారు.

ఆయనకు [illegible] శ్రీనివాసులు, [illegible] ఆయన కుమారులు.

నీటిమట్టం

[illegible]	19. 6 [illegible]
సర్వేపల్లి ..	11. 8 [illegible]
నెల్లూరు చెరువు	15. 1 [illegible]

నెల్లూరు బజారు

[illegible] 9672 ([illegible])	2800.00
.. [illegible]	800.00
[illegible] 20 ([illegible])	1750.00
.. 64	1700.00
[illegible] ([illegible] 708)	370.00
.. ([illegible])	290.00
.. [illegible] 1 కిలో	6.60
బంగారు సవర (8 గ్రా)	2 00.00
వెండి 1 గ్రా.	70.00
27 తేది మార్కెట్ యార్డు ధరలు —	
వేరుశనగ ([illegible])	820 - 00
[illegible] ..	690.00

★

డాగ్ షో

7-4-91 తేది ఆదివారం నెలూరు టౌన్‌హాల్‌లో

డాగ్ షో & జడ్జింగ్ ఉ॥ 9 నుండి 3 గం వరకు

మిగతా కార్యక్రమములు 3 నుండి 7 గం.ల వరకు

మద్రాను పోలిస్ డాగ్ విన్యాసము సా5 గం॥కు.

నెల్లూరు సబ్ జడ్జివారి కోర్టులో

I. A. No. 241/90

S. C. No 85/90

మేనేజరు, పినాకినీ గ్రామీణ బ్యాంకు, జగదేవిపేట - పిటిషనరు (వాది)

Vs

1) సుబ్బారెడ్డి కృష్ణారెడ్డి 2) వేమారెడ్డి ధనంజయ రెడ్డి 3) పుట్టా నరసయ్య - రెస్పాండెంట్లు (ప్రతివాదులు)

3వ రెస్పాండెంటుకు నోటీసు.

ఈ కేసులో పిటిషనర్ మీపై దావా చేసినందున పిటిషను దాఖలుచేసియున్నందుకు మీ నోటీసు నిమిత్తం 5.6.1991 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆదినం పగలు 10.30 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరుగాని మీ వకీలుద్వారాగాని మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి ఏకపక్షంగా తీర్మానించబడును.

—కొడవలూరు పద్మనాభయ్య
- పిటిషనర్ అడ్వకేటు

ప్రకటన

నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామకాపురస్తులు, ప్రస్తుతం వేదాయపాళెం కాపురము, లేటు గుమ్మడి సుధాకర్ భార్య గుమ్మడి సుశీలమ్మ, ఇందుమూలముగా, యావన్మందికి తెలియ చేయడమేమనగా:

నా భర్త లేటు గుమ్మడి సుధాకర్ మరియు ఆయన తండ్రి గుమ్మడి [illegible] జాయింటు కుటుంబస్తులుగావుంటూ, 8-11.87 తేదిన నాభర్త చనిపోయినాడు. నాకు గుమ్మడి సుభాషిణి, గుమ్మడి సునీత, గుమ్మడి సురేంద్ర, అను మైనరు బిడ్డలున్నారు. మామామగారు మా అనుమతి లేకుండా, మాకు తెలియకుండా, మాజాయింటు కుటుంబ ఆస్తులను పరాధీనంచేసి, తన కుమార్తెలకు, అల్లుళ్ళకు, వి క్రయాం ప్రతిఫలాన్ని అక్రమంగా అందచేస్తున్నారు. నన్ను నా బిడ్డలను పోషించనందున, నేను, నా బిడ్డలతో కూడా, మా తల్లిదండ్రుల ఇంటిలో ఆశ్రయం పొందియున్నాము. నాకు, నామైనరు బిడ్డలకు, మా జాయింటు కుటుంబ ఆస్తులమీద, వచ్చే ఆదాయం మీద హక్కు వున్నది. నామైనరు పిల్లలు కుటుంబ ఆస్తులలో, భాగము హక్కు కలిగియున్నారు. కావున, మా మామగారి వద్దనుండి, ఆస్తిని పరాధీనము పొందినట్లయితే, మా భాగానికి బాధ్యులు కాగలరు. లోకులు ఎవ్వరుగాని మా కుటుంబ ఆస్తులను పరాధీనము పొందరాదు. అవిధంగా పొందిన వారు ధనము చెల్లబాటు కాదని తెలుసుకోవలసినది.

గుమ్మడి సుశీలమ్మ

28.3.91 తేది

శివారెడ్డి పద్యాలు

400 కోట్లు

నాకు తెలియకుండ నాల్గువందల కోట్లు
పావలీకెక్కి వుంచి పెడితె
అప్పుచెప్పుడెన్ని అందిపెట్టిన వారి
తిరిగి చెల్లించవల తీర్పులేల?

అనుకోట్లకెంత అరబీకోటకెంత
లాభమ్ముకెంత లోన్లకెంత
దైవమెంత ఆంధ్రరాష్ట్రమ్ము నల్లారె
డ్డి ముఖ్యమంత్రి పెద్దషావు!

హైకోర్టు జ్యునాక పదవుల్లోకెరాక,
చెయ్యకపోయిననుకూ, చెడ్డాళ్ళంటూ
పూడుకుంటె నోరు పారేసుకుంటుంది
అయినపోయినమూక అదపాదపడ!

కవులలింగనంపి కట్నాలుదరిచేస్తె
సార్వభౌమమతె ఏకా సత్కరిస్తె
దాటుకారు నీప్రశస్తి నల్దిక్కుల్లో
ఆంధ్ర సరిపరేణ్య అలరించు!

ఈడికేమితెలుసు ఈ రాజకీయాలు
మంచిచెడ్డ ఈడి మందలేదు
ఎచ్చిపిచ్చికానివిడిరోజ్ త్రాసుంట
గోడకుంట ప్రొద్దులోకవుటోచ్చు!

కోవూరు సన్మానం

రత్నాకర జిల్లా కాంగ్రెసు అధినేత
సంజీవరెడ్డి, దాన్ని సత్కరించి
గణుతికెక్కె ఎంతగానో యా కోవూరు
మండలమ్ము ప్రొద్దమలుపు వచ్చె!

శాస్త్ర నిన్నానేదా కంచేలకున్నట్లు
కాంగ్రేసులో బొయ్యి కలిసినట్లు
విన్న, నీ ప్రశస్తి ఈవుర్క కోవూరు!
ఇంతకంటి భాగ్యమేమికలదు!

రాజీవ్ గాంధి

ఎన్నికల్లో రేపు అన్నోట్లు మనయేగ!
ప్రైమిమ్హా, ఊవు పట్టినాల్లా!
కనిని పళ్ళెపెడితె కాంతెంత, రాజీవ
రాము మాకుతెలుసు, రహసు మేము

పినాకినీతీరం

(2 వ పేజి తరువాయి)

పార్టీ మీద, పార్టీ ప్రతిస్వామిమీద, నాయకత్వంమీద ధ్వజమెత్తిరా, పార్టీ మీద ప్రతిపక్షీయులు విరుచుకుపడడానికి దోహదమిస్తూ, పార్టీలోనే రైట్‌రాయల్‌గా చెలామణయ్యే పరిస్థితి ఒక్క కాంగ్రెస్‌లోనే కనపడుతున్నది; అదుర్గతి ఆ పార్టీ కొక్కదానికే పట్టింది. ఇటువంటి విడ్డూరాలు, విపరీతాలు చూస్తుంటే కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటా అనేశంకకలుగుతుంది.

మామూలుసమయాలలో మానవసహజమైన కోపతాపాలకు అతీతులు కాలేకపోయినా, పరీక్షాసమయాలలోనైనా సహనాన్ని, సంయమనాన్ని పాటించి పార్టీని గట్టెక్కించడం బాధ్యతగల కాంగ్రెస్‌వాదిలక్షణం నా అభిప్రాయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి పరిణతిగల రాజకీయ వాది అనిపిస్తున్నారు; అవసర సమయాలలో వ్యక్తిగత అభిమాన దురభిమానాలను అవతలపెట్టి బాధ్యతగా ప్రవర్తించటంచేతనే ఆయన తన వ్యవహారసరళిద్వారా చాటుతున్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంలో కొంతభాగాన్ని ఆయనప్రకటించారు. ప్రకటించినంతవరకు తానుపార్టీలకు అతీతుడనిపించుకోవాలనుకున్నారు. మామూలుగా అయితే ఆయన కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి అనుయాయులతో నింపివుండాలి; కాని ఆయన ఆపని చేయలేదు; ఆ భేదాన్ని పాటించలేదు. సంజీవరెడ్డి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారికి వ్యతిరేకి, నిప్పుమీద వుప్పువేసి మొహం అడ్డంపెట్టినట్లుగా వుంటుంది వారిద్దరిమధ్య పొత్తిక. వ్యక్తిగతంగానే గాక, శ్రీ జనార్దనరెడ్డి అంతరంగికుడుగా కూడా సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డిని విరోధించాలి. ముఖ్యంగా ఈనాడు జనార్దన రెడ్డిపై శ్రీనివాసులురెడ్డిదుమ్మెత్తిపోస్తున్న సందర్భంలో సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డిని [illegible] పరిగణించాలి కాని [illegible] అనుభవంగల కాంగ్రెస్‌వాదు కాబట్టి, సమయసూత్రాలు ఎరిగినవాడు కాబట్టి సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డి పట్ల సద్భావాన్నే ప్రదర్శించారు, అసలేమీ తప్పుపట్టుకున్నారు.

24 తేది సంజీవరెడ్డిగారికి కోవూరులో సన్మానం. ఆసభలో సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిని పొగడుతూ మల్లీ కాపాట ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడంద్వారాను పనులు చేయడంద్వారాను, పేదసాదను ఆదుకోవడంద్వారాను మంచిపేరు తెచ్చుకున్నారని సంజీవరెడ్డి కొనియాడాడట. ఆసభలోనే సన్మానింపబడిన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చదలవాడ కృష్ణమూర్తి శ్రీనివాసులురెడ్డి రాజకీయాంను విమర్శిస్తూ, ఆయన రేపు పార్లమెంటు ఎన్నికలలో జనార్దనరెడ్డి-సంజీవరెడ్డిగార్లకు సహకరించి, కాంగ్రెస్ విజయానికి దోహద మివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశాడట.

అది శ్రీనివాసులురెడ్డిగారి నియోజకవర్గం; ఆ సభా నిర్వాహకులలో శ్రీనివాసులురెడ్డి అనుయాయులుకూడావున్నారు; పైగా ఎన్నికల సమయం. వీటన్నిటినీ మనసులోపెట్టుకొని, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడనే వాస్తవాన్ని విస్మరించకుండా జనార్దనరెడ్డి - ఆయన వర్గీయులు అపోహపడతారనే సంశయంకూడా లేకుండా సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డి పట్ల సద్భావంగా మాట్లాడాడు పుట్టినప్పటినుండి జీవితాన్నంతా నిస్వార్థంగా కాంగ్రెసుకు ధారపోశానని చెప్పుకునే స్వోత్కర్షీయులు గ్రహించదగిన అంశంకాదా ఇది?

• • •

అనుభవం కలిగి, మర్మాలు మెరుకువలు తెలిసిన కాంగ్రెస్‌వాది శ్రీ ఆనం సంజీవరెడ్డి అయితే; దశాబ్దం మొక్కలు తినని రాజకీయవాది అనిపించుకుంటున్నారు, తన ప్రకటనద్వారా శ్రీ మాదాసు గంగాధరం. శ్రీనివాసులురెడ్డికి హితుడుగా, ఇష్ట సఖుడుగా, సన్నిహిత అనుచరుడుగా, లోటుపాటులన్నిటిలో పాలుపంచుకున్నవాడు గంగాధరం. ఇప్పుడు వ్యతిరేకుడుగా తనపడలాడు అందువల్లనే ముఖ్యమంత్రిమీద విమర్శలు చేసినందుకు శ్రీనివాసులురెడ్డిమీద విరుచుకుపడుతూ, ఆయన పెట్టిన 250 సభల్లో తనకూ భాగముందని క్లెయిమ్ చేస్తున్నాడు శ్రీ గంగాధరం

గంగాధరంగారి రెండుపేజీల పత్రికా ప్రకటనలో ఒక ఆరోపణమాత్రం నమ్మశక్యంగాకుండా వుంది ముఖ్యమంత్రులమీద దండెత్తి కాంగ్రెస్‌నుండి గెంటించుకునే పరిస్థితులు కల్పించుకొని, ఆపిమ్మట తెలుగుదేశంలో చేరడానికి శ్రీనివాసులురెడ్డి మంతనాలు ప్రారంభించాడని గంగాధరం ఆరోపణ. అది శుద్ధ పొరపాటని మా విశ్వాసం. ఏ తంమాసిన నాయకుడు శ్రీనివాసులురెడ్డిని చేరదీస్తాడు? ఏ ఆవివేకి కొరివితో తలగోక్కోడానికి పూనుకుంటాడు? ఏ పనికిమాలిన పార్టీ ఆయనను చేర్చుకోడానికి సాహసిస్తుంది? విశ్వాసం, చెన్నుపోటు కార్యక్రమం గరిగినవ్యక్తిని ఎవరు విశ్వసిస్తారు? ఎవరు రాజకీయ బాహుబంధాలకు గురియవుతారు? గంగాధరంగారూ! నిజం కాదంటారా? మీరు పొరపాటుపడతారేదంటారా? సరేకాని—మీరు చెప్పినట్లు రాజకీయాలనుండి వెలివేయడం కాదు; ఆ హక్కు ఎవ్వరికీలేదు. ఇటువంటి అసహనపు జీవులు తమకుతాముగా రాజకీయాలనుండి విరమించి విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యకరంగా వుంటుంది.

శ్రీనివాసులురెడ్డిగారిని గూర్చి ఒక్క అక్షరంకూడా రాయకూడదనుకుంటాను; కోటు దండగ చేయకూడదనుకుంటాను. ఆయన మాటలు చేష్టలు చూచినప్పుడు సంయమనం కోల్పోతుంటాను నన్నునేను తిట్టుకోవలసిన, ఆశించుకోవలసిన బలహీనత ఇది!

NSR

ఎన్నికల దృశ్యం

(3 వ పేజి తరువాయి)

రద్దయిన లోకసభలోని 42 స్థానాల్లో 39 స్థానాలు గెలుచుకొని విజయ ఢంకా మోగించిన కాంగ్రెస్‌పార్టీ విషయమే ఇప్పుడు ఆసక్తికరంగా తయారైంది. రాష్ట్రంలో కొత్తగా ముఖ్యమంత్రిపీఠాన్ని ఎక్కిన శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి, పి సి సి అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావుకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షే. గత ఏడాది చెన్నారెడ్డి పరిపాలన దుష్ప్రభావం నుంచి తేరుకోకముందే ఎన్నికలురావడం కాంగ్రెస్ పార్టీకి ఒకరకంగాదెబ్బే. అయితే జనార్దనరెడ్డి పరిపాలనలో తీసుకుంటున్న ప్రజా సంక్షేమచర్యలు ఆ పార్టీకి శ్రీరామ రక్ష అయ్యే అవకాశంకూడా లేకపోలేదు.

మొత్తంమీద గతంలోమాదిరిగాగా ఈసారి లోకసభ ఎన్నికల్లో ప్రతిపక్షాల ఓట్లు చీలిపోవడం తథ్యంగా కనిపిస్తోంది. ఇదే జరిగేపక్షంలో కాంగ్రెస్ పార్టీకే లాభించే అవకాశముంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అతిరథుల నిష్క్రమణ

ఈసారి ఎన్నికల్లో కాయంగా పోటీ చేయగలరని భావించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్టీ రామారావు రంగం నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. మాజీ కేంద్ర మంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈసారి ఎన్నికలలో పోటీచేయడంలేదని, దాదాపు క్రియాశీలక రాజకీయాంకే గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించారు. గుంటూరు లోకసభ సభ్యుడు శ్రీ ఎన్.జి. రంగా ఇంతవరకు తన నిర్ణయం ప్రకటించలేదు అలాగే మాజీ కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ పి శివశంకర్ కూడా పోటీచేసేట్లు కనబడటంలేదు. ★



సినీ డైరెక్టరు అమంచర్ల శేషగిరిరావు కుమార్తె శశికళ ఎం. ఎ., తురగా వెంకటరమణ ఎం. ఎస్‌సి. వివాహం మార్చి 7 తేది నెల్లూరులో జరిగింది

పంచాంగం

ముహూర్తములు

31-3-91 తేది ఆదివారము ఉదయం గం. 7-50 లకు మేష లగ్నమున ఉపనయన వివాహ గృహారంభ వ్యాపారారంభములు.

3-4-91 తేది బుధవారము రాత్రి గం. 8-03 లకు తులా లగ్నమున వివాహము మీన చైత్రము ఆంధ్రప్రాంతమున దోషము లేదు.

తిథులు

చైత్ర మాసము

మార్చి

30 శని పూర్ణిమ ప. 12-15 గం.వ.
31 ఆది పాడ్యమి ప 11-26 ,,

ఏప్రెల్

1 సోమ విదియ ప. 1-10 ,,
3 మంగళ తదియ ప. 1-50 ,,
3 బుధ చతుర్థి ప. 3-00 ,,
4 గురు పంచమి సా. 4-45 ,,
5 శుక్ర షష్ఠి సా. 6-45 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

చిత్రం ద్వారా వచ్చిన డబ్బు కొడుకును తప్పించడానికి సరిపోయింది

మద్రాసు అడయార్‌లోని ఓ బంగళాలో ... [illegible]

"అక్షేపణలు పొందని "నంది అవార్డులు""

... 1990 సంవత్సరానికి 'ఎర్రమందారం' ... 'సీతారామయ్యగారి మనుమరాలు' ... 'హృదయాంజలి' ... [illegible]

... ఈనెల 29న హైదరాబాద్ ... [illegible] ... అవార్డుల ప్రదానం.

"బ్రహ్మర్షి విశ్వామిత్ర" ఏప్రెల్ 18న

ఎన్. టి. రామారావు ... [illegible] ... "బ్రహ్మర్షి విశ్వా...

—కొరవ 11వ పేజీలో

నేరప్రవృత్తులుగల చిత్రాలు నిర్మాత, దర్శకుల పిల్లలనే నేరస్తులను చేస్తున్నాయి!

మద్రాసు సినిమా వార్తలు

[illegible]



'కలికాలం'లో ... [illegible] ... జయసుధ

'పెళ్ళిపుస్తకం'లో పాతబాపు కనపడడు!

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible]

—కొరవ 11వ పేజీలో

జిల్లావార్తలు

(5 పేజీ తరువాయి)

మా స్కూలు, హాస్టలు పరిసరాలు... వాటిలో విద్యార్థులు... ప్రారంభం... యూనియన్... కోరారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీ ప్రసాద్ రావు, ఎలిమెంటరీ హెడ్మాష్టర్ శ్రీ పి. కొండయ్య, పాఠశాల విద్యార్థులు... శ్రీమతి ప్రభావతి, శ్రీమతి సుకన్యాదేవి, ... మాట్లాడారు...

దక్కిలి అక్షరయజ్ఞం

దక్కిలి సం పూర్ణ అక్షరాస్యతా కార్యక్రమం ... కలెక్టర్ శ్రీ కె. రాజు ... ప్రారంభించారు. మహాత్మాగాంధీ పిలుపు మేరకు స్వరాజ్యంకోసం ప్రజలు పోరాడినట్లు, ఇప్పుడు ప్రజలు ప్రతిస్పందిస్తేనే నిరక్షరాస్యతా నిర్మూలన సాధ్యపడుతుందని ఆయన అన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే కూడా అయిన ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మి సభలో పాల్గొన్నారు. ఈ అక్షర యజ్ఞంలో మహిళలు విశేషంగా పాలు పంచుకోవాలని కోరారామె. ... శ్రీ నేదురుమల్లి ... రెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సతీష్‌చంద్ర తదితరులు మాట్లాడారు.

ఇండ్లప్లాటు అమ్మబడును.

నెల్లూరు సమీపం ... గ్రామం ... ప్రక్కనే, మెయిన్ రోడ్డుకో 60 అంకణములు కల్గ ప్లాటు అమ్మబడును.

— వివరములకు —

భారతి మహిళా మండలి
దర్గామిట్ట, నెల్లూరు-524003.

నెల్లూరు సబ్‌జడ్జివారి కోర్టులో

O. S 83/90

మేనేజర్, పినాకిని గ్రామీణ బ్యాంక్
జగదేవిపేట —వాది

1) వరమాల దామోదరరెడ్డి
2) వరమాల రమణయ్య — ప్రతివాదులు

1-వ ప్రతివాదికి నోటీసు

పైవంబరదావాలో వాది ప్రతివాదులపై దావా దాఖలుచేసి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను 1-వ ప్రతివాదికి నోటీసులు జారీకానందున కోర్టువారు మీ నోటీసునిమిత్తం 9-4-91 తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 గం॥ మీ అభ్యంతరములున్నచో మీరుగాని మీ వకీలుగానివచ్చి తెలుపుకోవలెను లేనిచో మీ పరోక్షంలో పై దావా విచారించి తీర్మానము చేయబడును. వాయిదా 9-4 1991

కొరుటూరు పద్మనాభయ్య,
వాది అడ్వకేటు.

ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా యిల్లు జాగ్తాయును నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం గ్రామ కాపురస్తుడు దొడ్ల బలరామరెడ్డిగారి కుమారుడు పెద్ద అబ్బాయిరెడ్డిగారి వద్ద మా కక్షిదారుడు కొనుగోలు చేయుటకు విక్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు. సదరు ఆస్తికి సంబంధించిన టైటిల్‌డీడ్స్ తమవద్ద లేవని సదరు పెద్ద అబ్బాయిరెడ్డిగారు మా కక్షిదారునికి చెప్పి నమ్మించి విక్రయ అగ్రిమెంటు వ్రాయించి యిచ్చియున్నారు. సదరు యింటికి సంబంధించిన టైటిల్ డీడ్సుగాని, యితర దస్తావేజులుగాని ఎవరివద్దనైనా వుండి వారికి ఏ విధమైన హక్కులుగాని అభ్యంతరములుగాని వున్నయెడల యీ ప్రకటన తేది నుండి వెంటనే ... యీ క్రింది అడ్రసువారికి తెలియపర్చవలసినది. లేని యెడల సదరు ఆస్తిపై ఏ విధమైన తగాదా లేదని తీర్మానించుకొనబడును.

షెడ్యూలు: నెల్లూరు సంతపేట వార్డు నెం. 12 డ బ్లాకు నెం. 40 డ అసెస్‌మెంటు నెం 15480/14248 ద్ల గం 81 అంకణముల 67 చ॥ అడుగుల స్థలం యిందులోని మిద్దెయిల్లు క్రిందపైన కలిసి మొత్తం 66 అంకణములున్నా యీ యింటికి ఆముద్రిన యీనాటి చేర్చి సున్నా-హద్దులు: (తూ) వి.ఆర్. కాలేజి ... యిండి స్వంతగోడ (ద) ... (ప) రోడ్డు (ఉ) ... యింటి స్వంతగోడ

-ఎస్. వి. శర్మ
అడ్వకేటు: నెల్లూరు
26-3-91

బుచ్చి స్కూలుసభ

బుచ్చిరెడ్డిపాలెం జి. ప్ర. ప. హైస్కూలు వార్షికోత్సవం ఇటీవల స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డి కళ్యాణమండపంలో అహ్లాదకరంగా జరిగింది. ముందలా ధ్యక్షుడు శ్రీ మేనకూరు రాధాకృష్ణారెడ్డి అధ్యక్షించారు. జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ కె. సి. కోటయ్య, ప్రభుత్వ హైస్కూలు హెడ్మాష్టర్ శ్రీ ఎం. జె. ఎల్. ప్రసాద్ తదితరులు మాట్లాడారు. శ్రీమతి బెజవాడ ఈశ్వరమ్మ జ్యోతి వెలిగించారు. హెడ్మిష్టర్స్ శ్రీమతి కె. ప్రఫుల్లాదేవి నివేదిక చదివారు. శ్రీమతి దొడ్ల భూదేవమ్మ బహుమతులు పంచారు. శ్రీ కె. వెంకయ్య వందనాలు చెల్లించారు.

దాదాపు 20 ఏ శాంతో ఏకధాటి సాంస్కృతిక కాలక్షేపం కల్గించారు పిల్లలు.

చిగురుపాడు చౌకడిపో డీలర్ నియామకం అక్రమం

నాయుడుపేట మండలం చిగురుపాడు చౌకడిపో డీలర్‌షిప్‌కు కొత్తగా జరిగిన నియామకం అక్రమమని మాజీ జి. ప. చేర్మన్ శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఇదివరకు డీలర్‌గావుండి, పలు అక్రమాలకు పాల్పడి బ్లాక్‌లిస్టైన వ్యక్తినే మళ్ళీ నియమించారట 16 సంవత్సరాల ఎంప్లాయిమెంట్ సీనియారిటీతో విద్యార్హతలు కల్గిన హరిజన అభ్యర్థి వున్నప్పటికీ, ఇతర కారణాలతో ఈ నియామకం చేశారన్నది ఆయన ఆరోపణ.

వెంకటసుబ్బయ్యగారు సాధారణంగా ఇటువంటి ఆరోపణలు చేయరు. ఇప్పటి ఆయన వ్రాశారంటే అందులో నిజం వుండేందుకే ఆస్కారం ఎక్కువ. కలెక్టర్ గారు విచారించాలి

★

జనవాణి

(8 వ పేజీ తరువాయి)

... రైతుల ... నాటివరకు రైతులకు ... చేయలేదు. ఈ మొత్తం 15 లక్షలా 67 వేల వరకువుంది. దీనితో బ్యాంకు ఏజెంట్లు ఈ ఏడాది అప్పుబాకీలు వసూలు చేయడానికి రైతులదగ్గరకు పోలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి రైతు పెట్టిన సభ్యత్వం చెల్లించి సహకార సంస్థల ఉద్దరణ చేయాలని కోరుతున్నాను.

నెల్లూరు—సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి
మాజీ అధ్యక్షుడు,
నె. జి. కో. ఆ. సెంట్రల్‌బ్యాంక్

కలిచేడు మైకా సంస్థ నష్టంగానే వుంది!

కలిచేడు మైకా సంస్థ పనితీరు సక్రమంగా లేదని, ఆ అధికారి అసమర్థుడని 16 వేదీ సంచికలో మీరు ప్రాసిక వార్తా వాస్తవదూరం. మీరు పేర్కొన్న అధికారి శ్రీ సత్యనారాయణకు కేంద్రకార్యాలయం ఆదేశించలో సమర్థుడనే పేరుంది 80 ఏళ్ల క్రితం 800 మైకా గనులు పనిచేస్తుండేవి కాంట్రాక్టు, వెల్‌ఫేర్ నిధికి లక్షలాది రూపాయలు జమ అవుతుండేవి ఇప్పుడు మైకా ఉత్పత్తి లేదు నామమాత్రంగా పనిచేసే గనుల్లో మైనింగ్ ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది అందువల్ల సంక్షేమనిధి ఖజానా తగ్గిపోయింది. వైద్య సౌకర్యం, టీచర్ల నియామకం, హాస్టళ్ల నిర్వహణ, ఎక్స్‌రేప్లాంట్ వంటి సౌకర్యాలకు నిధులు లేవు. అందువల్ల ఇక్కడనుంచివంపే ప్రతిపాదనలను ఢిల్లీలో తిరస్కరిస్తున్నారు. ఈ వాస్తవం తెలియని వారు, వెల్ఫేర్ అధికారిని అపార్థం చేసుకుంటున్నారు, అంతే!

కాగితపర్తి -ఎస్. కృష్ణయ్య

శాసనసభ సమయం వృథా అయిపోతున్నది!

రాష్ట్ర శాసనసభలో ప్రజాహిత కార్యక్రమాలు, ప్రభుత్వ బిల్లులు, ఇతర అధికారిక వ్యవహారాలకంటే, శాసన సభ్యుల వ్యక్తిగత విషయాలకు అధిక సమయం తీసుకుంటున్నది. చట్ట సభల అమూల్య సమయం ప్రజలకు తప్ప, మరొకరికి ఉపయోగ పడడం అన్యాయం. రాజకీయ పార్టీలు ఒకరినొకరు తప్పుపట్టుకోవడానికి, నిందలువేసుకోవడానికి, ఒకే పార్టీలోని వారు తమరాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికి చట్టసభలను వాడుకోవడం ప్రజలకు అన్యాయం చేయడమే అవుతుంది ముఖ్యమంత్రిని కాని, మరొక నాయకుడ్నికాని వ్యక్తిగతంగా విమర్శించదల్చుకుంటే, అతడుచేసిన తప్పులను బయటపెట్టవలసివస్తే తమపార్టీ లెజిస్లేచర్ సమావేశాలలోగాని, పత్రికలద్వారాకాని చేయవచ్చు. చట్టసభలలో వ్యక్తిగత విమర్శలు, వ్యాఖ్యలు, విషయాలు చర్చిస్తూ పోతుంటే, ప్రజాసమస్యలు ఏమికావాలి?

ఉజ్జ్వలమైన పార్లమెంటరీయన్లు, తమ ప్రవర్తనలోని లోపాన్ని, ప్రజల పట్ల తమ బాధ్యతను గుర్తించి, చట్టసభల విలువైన సమయాన్ని ప్రజలకోసమే వాడేందుకు తగిన చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

బిట్రగుంట -ఎస్. ఎం. బాష

సి ఎ విద్యార్థుల స్థితి దయనీయం

నెల్లూరులో ఛార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సు చదివే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా వుంది. ఛార్టర్డ్ అకౌంటెంట్ ఇన్‌స్టిట్యూట్ నిబంధనల ప్రకారం ప్రతివిద్యార్థి కనీసం 3 సంవత్సరాలు రోజుకు 6 గంటలలెక్కన ఆడిటర్ దగ్గర పనిచేయాలి దీనికిగాను ఆడిటర్లు స్టయిఫండ్ కూడా ఇవ్వవలసి వుంటుంది. కాని నెల్లూరులో ఆడిటర్లు విద్యార్థులకు స్టయిఫండ్ ఇవ్వడంలేదు పనిగంటలు పాటించడంలేదు తమ ఇష్టం వచ్చినంత సేపు పనిచేయమని నిర్బంధిస్తున్నారు. రోజూ ఆడిటర్ సేవకే సరిపోతే ఇక మేము ఎప్పుడు చదువుకోవాలి? పరీక్ష ఎట్లా పాస్‌కావాలి? ఆడిటర్లు తమపనికి తగిన సిబ్బందిని నియమించుకోకుండా, మాచేత వెట్టి చాకిరీ చేయించుకొని, మా జీవితాలతో ఆడుకోవడం అన్యాయం. సమాజంలో గౌరవనీయులుగా చెలామణి అయ్యే ఆడిటర్లు తమ ప్రవృత్తిని మార్చుకోవాలి.

నెల్లూరు -ఒక సిఏ విద్యార్థి



కాటంరెడ్డి మధుసూదనరెడ్డి — స్వరూప
(వీరి వివాహం మార్చి 7 తేది నెల్లూరులో జరిగింది)

స్పెషల్ టీచర్ల జీతం చాలదు

స్పెషల్‌టీచర్లకు కేవలం రు 398 ల జీతం ఇస్తున్నారు. ఈ కరువురోజులలో ఈ జీతంతో ఎవరైనా బ్రతకగలరా? రెగ్యులర్ టీచర్లకు ప్రారంభవేతనమే రు 1600 లు. వారితో సమాన విద్యార్హత కల్గిన, సమానమైన విధి నిర్వహణచేస్తున్న స్పెషల్ టీచర్లకు మాత్రం అందులో నాలుగవవంతు జీతమిస్తున్నారు. సెలవలుకూడా అంతే. ప్రభుత్వం వీరి పట్ల ఇంత పక్షపాతవైఖరి ప్రదర్శించడమెందుకో అర్థంకాదు. స్పెషల్ టీచర్లకు, ఇప్పటి ధరలతో పోల్చినప్పుడు, కనీసం వెయ్యిరూపాయల జీతం ఇవ్వడం ధర్మమనిపించుకుంటుంది. ప్రభుత్వ పెద్దలు స్పెషల్ టీచర్ల బాధను అర్థంచేసుకొని, వారికి న్యాయంచేయాలని కోరుతున్నాము.

—పొన్నూరు వెంకటేశ్వరరావు
కార్యదర్శి
జిల్లా టి జె పి కమిటీ

కావలి

ఇ ఎస్ ఐ ఆస్పత్రిముందు ఆక్రమణలు

ఎం.కే. పే. జాజా మహాలలో ఈ కొరత ఎంత తీవ్రతరంగా వు న్నదో తెలుసుకోవచ్చు. అన్నిపేటలో ఒక్కొ పబ్లిక్ కొళాయి వేయవలసినట్లు మునిసిపల్ కౌన్సిల్ జనవరిలో తీర్మానించింది

సింహపురి
(4 వ పేజీ తరువాయి)

ఇప్పటివరకు ఎటువంటిచర్యా లేదట.

ఆనందారావు వ్రాస్తే తెలుస్తున్న విషయమిది. వ్రాయలేక, చెప్పుకోలేక, ఆందోళన చేయలేక అవస్థలుపడే మూగ జీవులు బస్తీలలో వేలాదిమంది వున్నారు. కొళాయిలులేని పరిదేశాలు అనేకం వున్నాయి; కొళాయిలు ఎండిపోతే వారికి గొంతు తడుపుకోడానికికూడా దిక్కులేదు అంటున్నారు. కొత్తగా వేగంగా అభివృద్ధిచెందుతున్న ప్రాంతాలు, ముఖ్యంగా దర్గామిట్ట ప్రాంతంలో ఈ పరిస్థితులు దుర్భరంగా వున్నాయి.

కొత్త కమీషనర్ శ్రీ రామనారాయణ రెడ్డిగారు చేర్మెన్‌తోటి ఆయాకౌన్సిలర్లను వెంటబెట్టుకొని ప్రతివార్డు తిరగగలిగితే, ఆయాసమస్యలు వారికి ప్రత్యక్షంగా అవగాహనకవస్తే వీలుంటుంది. కొళాయిలలో ముడుగునీరు రావడం, కొళాయిలు వుండి నీరుకొరతగావుండడం, అసలు కొళాయిలు లేక దురవస్థం పాలుగావడం— పీటన్నిటిని అధ్యయనం చేయండి; తగిన చర్యలు తీసుకోండి. నిధులు వసతినిబట్టి వరుసక్రమంలో కొళాయిలను కొత్తగా విస్తరింపజేయండి!

ఇ. ఎస్. ఐ. ఆస్పత్రి ప్రదేశాన్ని చూడండి!

పొదలకూడురోడ్డులో ఇ. ఎస్. ఐ. ఆస్పత్రివుంది; విశాలమైన ప్రదేశంలో అందమైన భవనం; వసతైన డాక్టర్ల క్వార్టర్లు... అన్ని సౌకర్యాలు వున్న ఆస్పత్రి అది. ఆస్పత్రి ప్రారంభమై, భవనాలు నిర్మాణమై దాదాపు ఇరవైఏండ్లు అయివుంటుంది. ఆస్పత్రినిండ భవనం మీద ప్రభుత్వం ఎన్నోలక్షలు ఖర్చులేని వుంటుంది కాని ఇన్నేళ్ళుగా దానికి కాంపౌండుగోడ కట్టే చదానికి, మంచిగేటు పెట్టటానికి ఈనాటివరకు గతి లేదు. మొగాటితున పెట్టివదిలేసిన అకాంపౌండు గోడ పాడైపోయివుంది. ఆస్పత్రి కాంపౌండును పరిరక్షించేయడానికి, ముఖ్యంగా దాలు జిల్లేకుచెట్లు తీయించి అవరణాన్ని అందంగా వుంచడానికి డాక్టర్లకు గాని, దక్కిన సిబ్బందికిగాని శ్రద్ధ వున్నట్లులేదు. క్వార్టర్సుకూడా ఎలా వున్నాయో ఏమో తెలియదు. ముఖ్యంగా, క్రమశిక్షణ, పొదక్షడం కుండా నెల్లూరుతో ప్రభుత్వ డాక్టరుగా వుండదలచుకున్నవారు కోరుకునే ఆస్పత్రి ఇది. వాళ్ళ డ్యూటీ వాళ్లు సక్రమంగా చేయవచ్చుగాని, ఆస్పత్రిని మంచిస్థితిలో వుంచాలి అనే ఆసక్తి సహజంగా వుండదు.

మేము ఇక్కడ చెప్పదలచింది అది కాదు. ఆస్పత్రి కనపడకుండా రోడ్డు ప్రక్కన జరిగిన ఆక్రమణలను గుర్తించండి. హోటళ్ళు, టీ అంగళ్ళు, సిమెంటు ఇటుకలు తొట్లు తయారుచేసే కేంద్రాలు... ఒక్కటేమిటి అన్నిరకాల ఆక్రమణలు ఆ ఆస్పత్రి కప్పేసి వున్నాయి. ఏదో ఒక రోజు ఆ కోటలోకి పోవడానికి ఎక్కడ రెండు మార్గాలలో ఒకదానినిమాత్రం వదిలారు! ఆ తోటనుకూడా ఆక్రమించుకొని దాని మూసివేసినా ఆశ్చర్యపోనవసరంలేదు! ఈవిధంగా ఆస్పత్రి ముందు ఆక్రమించుకోడానికి ఎంత ధైర్యం కావాలి! ఎంత అండ వుండాలి! మునిసిపాలిటీ వ్యతిరేకమైనా, ఆస్పత్రి ప్రాయమైతే తప్ప ఇటువంటి దురాక్రమణలు జరిగేదానికి వీలుంటుందా? ఆస్పత్రి డాక్టర్లయినా అధికార్లకు రిపోర్టుచేసి వాటిని ఎందుకు తొలగింపజేసుకోలేకున్నారు? అవిశాఖకార్యం కాదనుకున్నారా? తమకుపట్టినపని అనుకున్నారా? ఈ ఆక్రమణలతో, ఆవరణలోని చెట్టుపుట్లతో ఆస్పత్రి పరమ అసహ్యంగా కనపడుతున్నది. ఆక్రమణదారులకు ప్రత్యామ్నాయంగా ఎక్కడైనా స్థలాలిప్పించి, మునిసిపాలిటీ వాటిని తొలగింపజేయడం అవసరం.

పొదలకూరురోడ్డులో రోజురోజుకు ఆక్రమణలు పెరిగిపోతున్నాయి; రోడ్డు దగ్గరకు వస్తున్నాయి? ఇవి ఎవ్వరికీ కనపడడంలేదా? ఆ రోడ్డు ప్రాంతాలను, అందరున్ని కాపాడడం అయా వార్డు కౌన్సిలర్ల ధర్మంకూడా కాదా?

నారాయణ పొందుపరచ్చిన ఎన్నోదాన సమాజ భవనంలో ఘనంగా సన్మానించారు. కాకిన సభ్యులు ఎటిరప పెద్దలు ఎందరో పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుకూడా సన్మానాలందటే సంతోషంగావుంది.

. . .

సంస్కృత కళాశాల వార్షికోత్సవం 18 తేది ప్రిన్సిపాల్ శ్రీ టి. వి. నరసింహం అధ్యక్షతన జరిగింది శ్రీ తక్కిదాల శ్రీనివాసులు తన ప్రసంగంలో ప్రతి విద్యార్థి కనీసం ఒక్కరికైనా అక్షరజ్ఞానం కల్గించాలని పురోద్బోధించారు. విద్యార్థి నాయకుడు శ్రీనివాసులు వందనాలు చెల్లించారు.

. . .

రామలింగాపురంలోని శ్రీ సాయి విద్యానికేతన ప్రథమ వార్షికోత్సవం 28 తేది జరిగింది. శ్రీ పుట్టా బలరామరెడ్డి, శ్రీ పులింకర్నాకరరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

. . .

ఎ. బి ఆర్ నగర్ వద్దగల సరస్వతి విద్యాలయ వార్షికోత్సవం శ్రీ జక్కా వెంకయ్య ముఖ్య అతిథిగా జరిగింది శ్రీ కానురాజు, సూర్య అధ్యక్షత వహించిరి శ్రీ హనుమంతరావు మాట్లాడారు ★

చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాయి)

ముళ్ళపూడి వెంకటరమణ వ్రాసినమాటల్లోనూ సమ్మంలేదు. అదుద్ర పాటల్లో రెండు వినువైనవివున్నాయి. "సంకీర్తనిర రపూహించినాను సరదాల సరిగంచు నేయించినాను"- అన్నపాటను మహాదేవన్ సంగీతంలో కమ్మగా వినగలిగాము.

మారుతున్న కాలంతో, అభిరుచులతో మారలేక కొంతకాలంగా చిత్రరంగానికి దూరంగావున్న దర్శకుడు బాపు, తన సహచరుడు ముళ్ళపూడి వెంకటరమణ కలయికతో ఈచిత్రం నిర్మించాడు. మొట్ట మొదట తన చిత్రాల్లోని విలువలను ఈ చిత్రంలో కనుపరచలేకపోయాడు. ఇక ఇతను మంచి చిత్రాలు తియ్యగలడన్న నమ్మకంపోయింది. దివ్యవాణి, సిందూజాలను కెమెరా పనితనంతో తాను గీసే బొమ్మలతీరుతో, అందంగా చూపించాడు కాని ఇవి మాత్రమే చిత్రం విజయానికి తోడ్పడవుగా. చిత్రం కొంతవరకు విలువలను సంతరించుకున్నదంటే, గుమ్మడి, రాజేంద్రప్రసాద్, కలలేక సుధాకర్ నటనవల్లనూ, దివ్యవాణి, సిందూజా ఒంపుసొంపులవల్లనేనని చెప్పాలి. ★



నెల్లూరు బర్మాషెల్ గుంట - రంగనాయకులపేటల నుండి తొలగింపబడిన పేద ఆక్రమణదారులు రెండువేల మందికి పునరావాసం కల్పించేవరకు మూడురోజుల పాటు భోజనవసతి కల్పించిన 'సేవాజ్యోతి' అధ్యక్షుడు జె. ఎల్. నారాయణ; ప్రక్కనే మునిసిపల్ చేర్మెన్ టి. రమేష్‌రెడ్డి.

సేవాజ్యోతి సేవ

శ్రీ జె. ఎల్. నారాయణ అధ్యక్షుడుగా, శ్రీ ఎం. సంజీరావు కార్యదర్శిగా వున్న 'సేవాజ్యోతి' సేవ సార్థకంగా, ప్రశంసనీయంగావుంది. జె ఎల్ నారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎంత జోరుగా సాగిస్తున్నాడో, సేవా కార్యక్రమాలలోకూడా అంత ఎక్కువగానే పాల్గొంటున్నాడు.

ట్రంకురోడ్డులో జాఫర్‌సాహెబు కాల్వ సమీపంలో వున్న బర్మాషెల్ గుంట, రంగనాయకులపేటలోని ఆక్రమణదార్లను తొలగించి వెంకటేశ్వరపురంలో ప్రత్యామ్నాయ వసతి కల్పించింది మునిసిపాలిటీ. ఇక్కడనుండి అక్కడకు మారడానికి పట్టిన మూడురోజుల వ్యవధిలో ఆ రెండువేల మంది ప్రజలకు నారాయణగారి సేవాజ్యోతి రెండుపూటల భోజన వసతి కల్పించిందట మునిసిపల్ చేర్మెన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి కూడా ఈ సేవాకార్యక్రమంలో పాల్గొన్నారు.

జె. ఎల్. నారాయణ ధనాన్నేకాదు పుణ్యాన్నికూడా అపారంగా మూటకట్టుకుంటున్నాడండి! ధనికులకు ఇటువంటి ధార్మికబుద్ధి వుండడం అరుదు.

అవి—ఇవీ—అన్నీ

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడైన నంద్యాలలో శ్రీ ఆనం సంజీవరెడ్డిని అర్థవెళ్ళకుండ వుపాధ్యక్షుడు శ్రీ కొండా సత్య...

భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్‌వారు 21 తేది వర్నాలగుం కోర్కెలతో సీనియర్ సూపరింటెండెంట్ ఆఫీసు ముందు ధర్నా చేశారు. యూనియన్ నాయకులు పెక్కుమంది వివిధ ప్రదేశాలనుండి వచ్చి పాల్గొన్నారు.

. . .

నెల్లూరు జూనియర్ ఛేంబర్ అధ్యక్షుడుగా యూత్‌కాంగ్రెసియుడు శ్రీ దరిశ నరసింహారావు ఎన్నికైనాడు. అభినందనలు!

. . .

వ్యాపారులు, విజిలెన్స్ అధికారులు చర్చించుకొని వేరుసెనగ, పెసలు, మినుములు వ్యాపారులు మార్కెట్ యార్డులోనే కొనవలసిందిగా తీర్మానించుకున్నారని, రైతులు తమ వుత్పత్తులను ప్రతిపరిటి రోజూ వుదయం 9 గంటలకు మార్కెట్ యార్డుకు తెచ్చి గిట్టుబాటుధరకు అమ్ముకొని పోవచ్చునని నెల్లూరు మార్కెట్ సంఘం స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి శ్రీ వి. వి. రెడ్డి తెలియజేస్తున్నారు.

. . .

బాలాజీనగర్ యువ రైతన్న యువజన సంఘానికి శ్రీ శ్రీధర్ నాయుడు అధ్యక్షుడుగా, పి. పి రామయ్య కార్యదర్శిగా, పి. సత్యనారాయణ మెంబరుగా ఎన్నికో జరినారు.

. . .

రైతులోకం

(4 వ పేజీ తరువాయి)

నివర/సి. ఆర్. 94-18) ఈ రకము పంటకాలము 110-115 రోజులు. హెక్టారునకు దిగుబడి 5.5-6 5 (మూడుపుట్లు) టన్నులనివ్వగలదు గింజ పొడవుగా నాణ్యతకలిగి 'సూపర్‌ఫైగా' గుర్తింపబడింది. తుంగ్రోవైరస్ తెగులును కొంతవరకు తట్టుకొంటుంది. అగ్గితెగులు ఉధృతి ఎక్కువైనపుడు వ్యాధికి గురయ్యే అవకాశముంది.

జె.8: ఈ రకము పంటకాలము 105 రోజులు. గింజ పొడవుగా నాణ్యతకలిగి వుంటుంది. దిగుబడి హెక్టారునకు 6-6.5 టన్నులనివ్వగలదు. పీడి ఎద్దతిని తట్టుకొనగలదు తుంగ్రోవైరస్ వ్యాధిని కొంతవరకు తట్టుకొనగలదు. కాని అగ్గితెగులుకు గురిఅయ్యే ప్రమాదముంది.

ఐ ఇ టి 7280: ఈ రకాన్ని ఆర్. పి. 79-28 మరియు జీటావ్ రకాలను సంకరపరచి రూపొందించారు. కాలపరిమితి 110-115 రోజులు. గింజ మధ్యస్థ పొడవుతో నాణ్యత కలిగి వుంటుంది. హెక్టారునకు 5.5-6.0 టన్నులు (మూడుపుట్లు) వరకు దిగుబడి నివ్వగలదు. తుంగ్రోవైరస్ తెగులును కొంతవరకు తట్టుకొంటుంది ★

సినిమా

(9 వ పేజీ తరువాయి)

మిత్ర'' ఏప్రిల్ 18 వ విడుదల చేయడానికి ముహూర్తం నిర్ణయించారు. అదే రోజున ఉత్తరాదిన హిందీ వెర్షన్ కూడా విడుదలవుతుంది.

రామానాయుడు ముద్రణాలయం

హైదరాబాద్ నాచారంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఈనెలనాడు 'సురేష్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్'కు ప్రారంభోత్సవం జరిగింది. ★

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
అరుసెలలకు	రూ. 40-00
విడి ప్రతి	రూ. 1-50

శుభప్రారంభం

1-4-1991 తేది సోమవారం ఉదయం 6-30 – 7-30 గంటలమధ్య

బాలాజీ ఐస్ ఫ్యాక్టరీ

కపర్ది స్టాల్రెవోర్క్స్ ఎదురుగా-

నవలాక్ గార్డెన్స్, నెల్లూరు–524002.

చేపలు, రొయ్యలు రైతుల సౌకర్యార్థం

వారికి కావలసిన ఐస్, ప్యాకింగ్ మెటీరియల్, లారీలు అన్నీ పకడ్బందీగా మీకు ఏర్పాటు చేస్తాం. అన్ని వేళలా ఈ సౌకర్యం మీకు లభ్యమగును. వినియోగించుకోమని మనవిచేస్తున్నాం.

అందరికీ ఇదే మా ఆహ్వానం

శుభాకాంక్షలు

విష్ణు ఐస్ ఫ్యాక్టరీ
రెడ్డిగుంటరోడ్డు-నెల్లూరు.

సింధూ ఐస్ ఫ్యాక్టరీ
అల్లీపురం-నెల్లూరు

కామాక్షి ఐస్ ఫ్యాక్టరీ
తడికెలబజార్-నెల్లూరు

రాఘవేంద్ర ఐస్ ఫ్యాక్టరీ
ముత్తుకూరురోడ్-నెల్లూరు

శ్రీనివాస ఐస్ ఫ్యాక్టరీ
అల్లీపురం

కోకిల బార్ అండ్ రెస్టారెంట్
ఇందిరాభవన్ రోడ్-నెల్లూరు ఫోన్: 28806

పి. రామచంద్రనాయుడు
బ్లాక్‌డాగ్ బార్ & రెస్టారెంట్, జి.వి. వీధి, నెల్లూరు

మురళీకృష్ణ హోటల్ A/c
మద్రాసు బస్టాండ్-నెల్లూరు

వాసవీ ఐస్ ఫ్యాక్టరీ
రెడ్డిగుంట రోడ్-నెల్లూరు

దేవరాయ ఏజన్సీస్
నెల్లూరు

పి. వి. ప్రసన్నకుమారరెడ్డి
కళ్యాణి ఫిలింస్-నెల్లూరు

శ్రీనివాసమహల్
నెల్లూరు

నర్తకి థియేటర్ 70 M M
నెల్లూరు

మోహన్ రైతు సెంటర్
ట్రంక్ రోడ్-నెల్లూరు

సుందరమహల్
కోవూరు

మహాలక్ష్మి పిక్చర్స్
నెల్లూరు

మహాలక్ష్మి కార్డ్స్ ప్రింటర్స్
వేదాయపాళెం బస్టాప్ నెల్లూరు

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press. - Nellore